రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు ;
7396014218 / 6302990763
సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 21 | ఆదివారం 9 - 2 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 21 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 9 SUNDAY FEBRUARY 2025 PAGES : 8 Rs :2-00

## ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారు: ప్రధాని మోదీ



**ఢిల్లీ:** గతంలో ఎన్నడూ లేనంతగా హోరాహోరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ మళ్లీ పాగా వేసింది. ఈ నేపథ్యంలో, ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారని అన్నారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చని పేర్కొన్నారు. పనితీరు ఆధారంగానే అనేక రాష్ట్రాల్లో మళ్లీ బీజేపీకే అధికారం ఇస్తున్నారని తెలిపారు. హర్యానాలో సుపరిపాలనకు నాంది పలికామని, మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలుగా అండగా ఉన్నామని మోదీ చెప్పారు. బీహార్ లో నితీశ్ కుమార్ కూడా ఎన్డీయేపై విశ్వాసం ఉంచారని, ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారని వివరించారు. బీజేపీ పథకాలు పేదలు, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉంటాయని స్పష్టం చేశారు. మోదీ గ్యారెంటీ అంటే తప్పకుండా పూర్తయ్యే గ్యారెంటీ అని ఉద్ఘాటించారు. "ఢిల్లీని వాతావరణ కాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమే అధికారంలో ఉంది. ఎన్డీయే పాలిత రాష్ట్రాలతో పోల్చితే ఢిల్లీలో పాలన ఎంత అధ్వానంగా ఉందో అందరూ చూశారు. అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అవినీతి కేసులో జైలుకు వెళ్లారు. అవినీతికి వ్యతిరేకంగా అన్నా హజారే ఎన్నో సంవత్సరాల పాటు పోరాడారు. ఇవాళ ఆ అవినీతి పార్టీ ఓటమిపై అన్నా హజారే కూడా సంతోషిస్తున్నారు. అభివృద్ధి వైపే ఉంటామని ఢిల్లీ ప్రజలు ఓటుతో ఘనమైన తీర్పు ఇచ్చారు. యమునా నది మనందరికీ పూజ్యనీయమైన నది. కానీ, ఆ నది పరిశుభ్రతను నిర్లక్ష్యం చేశారు.కాలుష్య కోరల్లో చిక్కుకున్న యమునా నదిని మేం ప్రక్షాళన చేస్తాం. యమునా నది పవిత్రతను కాపాడతాం. ఇది మోదీ గ్యారెంటీ" అంటూ ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ కాంగ్రెస్ పార్టీపైనా స్పందించారు. ఢిల్లీలో వరుసగా 6 ఎన్నికల్లో కాంగ్రెస్ ఖాతా తెరవలేదని ఎద్దేవా చేశారు. సున్నా సీట్లతో రెండు పర్యాయాలు హ్యాట్రిక్ కొట్టిన కాంగ్రెస్ కు గోల్డ్ మెడల్ ఇవ్వొచ్చని వ్యంగ్యం ప్రదర్శించారు. కాంగ్రెస్ నేతలను అర్బన్ నక్సల్స్ తో పోల్చారు. కాంగ్రెస్ నేతలు అర్బన్ నక్సల్స్ భాష మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రాల్లో వివిధ వర్గాల ప్రజలను రెచ్చగొట్టడమే కాంగ్రెస్ పని అని మండిపడ్డారు.

## ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారు: సీఎం చంద్రబాబు



అమరావతి: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఉండవల్లిలోని నివాసంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ రోజు ఢిల్లీలో బీజేపీ గెలుపు, కేవలం ఢిల్లీ ప్రజల గెలుపు కాదని... ఇది దేశ ప్రజల గెలుపు కూడా అని అభివర్ణించారు. పీపుల్స్ ఫస్ట్ అనే మోడల్ మాత్రమే పని చేస్తుందని ఈ ఎన్నిక మరోసారి నిరూపించిందని అన్నారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని, ఇది చారిత్రాత్మకం అని వివరించారు.కొందరు నేతలు సంక్షేమ కార్యక్రమాల పేరుతో అవినీతికి పాల్పడుతున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఇటువంటి కొందరు నేతల వల్ల రాజకీయ కాలుష్యం పెరుగుతోందని వ్యాఖ్యానించారు. ఆమ్ ఆద్మీ పార్టీ పాలనలో ఢిల్లీలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయిందని అన్నారు. కొన్ని విధానాలవల్ల ఢిల్లీ అత్యంత కాలుష్య నగరంగా మారిందని తెలిపారు. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రానికి అన్ని రంగాల్లో మంచి పేరుండేదని, ఇవాళ పంజాబ్ అంటే డ్రగ్స్ గుర్తుకువస్తున్నాయని చంద్రబాబు విమర్శించారు. ఇటు, ఏపీలో వైసీపీ పాలనలో మద్యం మాఫియా తయారైందని ఆరోపించారు. ఏపీలో, ఢిల్లీలో అమలు చేసిన పాలసీలకు విజయం దక్కలేదని స్పష్టం చేశారు. ఏపీలోనూ, ఢిల్లీలోనూ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదని, ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్తును కాటేశా..రని, ప్రజల అవకాశాలను పూర్తిగా నాశనం చేశారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంపద సృష్టించలేని, ప్రభుత్వానికి ఆదాయం పెంచలేని నేతలు ఎందుకు? అని ప్రశ్నించారు. ప్రజల జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం పెరుగుతూ ఉండాలని... కానీ ఏపీ, ఢిల్లీలో ఈ అంశాలు తిరోమగనం చెందాయని అన్నారు. అయితే... ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారని చంద్రబాబు వెల్లడించారు. గుజరాత్ లో సుస్థిర పాలన కారణంగా వృద్ధి రేటు బాగా పెరిగిందని తెలిపారు. చాలా రాష్ట్రాలను దాటుకుని గుజరాత్ లో తలసరి ఆదాయం పెరిగిందని అన్నారు. మోదీ విధానాలు సరైనవని ప్రజలు నమ్ముతున్నారని, గుజరాత్ లో మోదీ తెచ్చిన విధానాలు అత్యుత్తమ ఫలితాలు ఇచ్చాయని తెలిపారు.

## ఎన్నికల ఫలితాలపై స్పందించిన కేజ్రీవాల్



న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తమదే విజయం అని ఈ ఉదయం వరకు ఎంతో ధీమాతో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీకి దిమ్మదిరిగిపోయింది. ప్రస్తుతం ఓట్ల లెక్కింపు కొనసాగుతుండగా... అత్యధిక స్థానాల్లో బీజేపీ ముందంజలో ఉంది. ఎన్నికల ఫలితాలు అధికార ఆప్ కు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సత్యేందర్ జైన్ వంటి అగ్రనేతలు ఓటమిపాలయ్యారు. వారంతా బీజేపీ హవాలో కొట్టుకుపోయారు. ఈ ఘోర పరాజ యంపై కేజ్రీవాల్ తొలిసారిగా స్పందిం చారు. ప్రజల తీర్పును వినమ్రంగా అంగీకరిస్తున్నా మని, ప్రజా నిర్ణయాన్ని శిరసావహిస్తామని తెలి పారు. ఎన్నికల్లో విజయం అందుకున్న బీజేపీకి శుభాభినందనలు తెలుపుతు న్నానని వెల్లడిం చారు. ప్రజాసేవ కోసమే రాజకీయా ల్లోకి వచ్చానని, ఈ ఫలితాలతో తన స్ఫూర్తి దెబ్బతిం టుందని భావించడంలేదని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో గట్టిగా పోరాడిన ఆమ్ ఆద్మీ పార్టీ నేతలకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని కేజ్రీవాల్ వివరించారు. గత పదేళ్లలో ఢిల్లీలో తాగునీరు, విద్యుత్ సహా అనేక రంగాల్లో గణనీయమైన మార్పులు తీసు కువచ్చామని వెల్లడిం చారు. ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజల వెంటే ఉంటా మని పేర్కొన్నారు. ఈ మేరకు కేజ్రీవాల్ ఓ వీడియో సందేశం వెలువరించారు.

## బీసీ సంక్షేమశాఖ హాస్టళ్లలో టెన్‌లో వంద శాతం రిజల్ట్ రావాల్సిందే

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- తరుచూ హాస్టళ్లను సదర్శించండి
- జిల్లా స్థాయిలో బీసీ సంక్షేమశాఖాధికారులకు మంత్రి ఆదేశం



తిరుపతి : కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా రాబోయే పదో తరగతి పరీక్షల్లో బీసీ హాస్టళ్లలో వంద శాతం మేర ఫలితాలు రావాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. ఇందుకోసం విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి స్పెషల్ క్లాస్ లు నిర్వహించాలని ఆదేశించారు. శనివారం తిరుపతిలో పద్మావతి గెస్ట్ హౌస్ లో జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత సమీక్షా సమావేశం నిర్వహించారు. మరో నెల రోజుల్లో జరగనున్న పదో తరగతి పరీక్షల నేపథ్యంలో బీసీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల విద్యార్థుల ప్రిపరేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్టళ్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులను ఒత్తిడికి గురిచేయకుండా, పరీక్షలకు సిద్ధమ య్యేలా సన్నద్ధం చేయాలన్నారు. పాఠాలపై అవగాహన కలిగేలే బోధించా లన్నారు. మెటీరియల్ అందజేయాలని, వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాల న్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకం నిలబెట్టుకునేలా కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా పదో తరగతిలో ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు.

**నిధుల సమీకరణలో అలసత్వం వద్దు**

బీసీ హాస్టళ్ల అభివృద్ధికి ప్రభుత్వం అందజేసే నిధులతో పాటు సీఎస్ఆర్ ఫండ్స్, ఎంపీ ల్యాడ్స్ నిధుల సేకరించాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను మంత్రి సవిత ఆదేశించారు. సీఎస్ఆర్ ఫండ్స్ కోసం జిల్లా పరిధిలో పరిధిలో ఉన్న పరిశ్రమల యాజమా న్యాలను కలవాలన్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్ ను సంప్రదించాలన్నారు. పార్లమెంట్ సభ్యుల నుంచి ఎంపీ ల్యాడ్స్ నిధులు వచ్చేలా కృషి చేయాలన్నారు. ఎంపీలిచ్చే నిధులతో వారి పార్లమెంట్ పరిధిలో ఉన్న బీసీ హాస్టళ్ల అభివృద్ధికి వెచ్చించనున్నట్లు తెలియజేయాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అందరూ ఎంపీలకు ఎంపీ ల్యాడ్స్ నిధుల కోసం లేఖలు రాసినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే కొందరు ఎంపీలు తమ పార్లమెంట్ పరిధిలో ఉన్న బీసీ హాస్టళ్ల అభివృద్ధి నిధుల కేటాయింపునకు అంగీకారం తెలిపారన్నారు. గత బడ్జెట్ లో కేటాయించిన నిధులు వినియోగించి హాస్టళ్ల మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. దాతలను సంప్రదించి, విరాళాలు సేకరించి హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని మంత్రి సవిత సూచించారు.

**ఎప్పటికప్పుడు హాస్టళ్లను సందర్శించండి**

జిల్లా స్థాయి బీసీ సంక్షేమ శాఖాధికారులు ఎప్పటికప్పుడు తమ పరిధిలో ఉన్న హాస్టళ్లను సందర్శించాలని మంత్రి సవిత ఆదేశించారు. తప్పనిసరిగా హాస్టల్ విజిట్స్ చేయాలని, దీనికి సంబంధించిన నివేదిక తనకివ్వాలని స్పష్టంచేశారు. జిల్లాస్థాయి అధికారులు తరుచూ హాస్టళ్లు సందర్శించడం వల్ల వార్డెన్లు, ఇతర సిబ్బంది అప్రమత్తంగా ఉంటారన్నారు. గత ప్రభుత్వం పెట్టిన డైట్ బకాయిలు చెల్లించామన్నారు. విద్యార్థుల భవిష్యత్తు మన చేతిలో ఉందని, అధికారులంతా బాధ్యతాయుతంగా పనిచేయాల్సి ఉందని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఈ సమీక్షా సమావేశంలో బీసీ జిల్లా సంక్షేమ శాఖాధికారి చంద్రశేఖర్, ఏబీసీడబ్ల్యూఈవోలు బి.జ్యోత్స్న, ఐ.కృష్ణయ్య, కె.లక్ష్మీనారాయణ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పై విశ్వాసం మరోమారు రుజువైంది

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



అమరావతి: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ విజయంతో ప్రధాని నరేంద్ర మోదీపై ప్రజలకు ఉన్న విశ్వాసం మరోసారి రుజువైందని అన్నారు. భారత్ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా మోదీ పాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. మోదీ నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకో వడంలో ఢిల్లీ పాత్ర అత్యంత కీలకమని జనసేనాని పేర్కొన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా దేశ రాజధానిలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయికి చేరతాయని తెలిపారు. ఆర్థిక అవకతవకలకు ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాల అమలు, పరిపాలన సాగుతాయని ఢిల్లీ ప్రజలు విశ్వసించారని పవన్ పేర్కొన్నారు. హోంమంత్రి అమిత్ షా రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. ఢిల్లీ అభివృద్ధికి, దేశ రాజధాని శ్రేయస్సు, సంక్షేమం కోసం వికసిత సంకల్ప్ పత్రం ద్వారా బీజేపీ ఇచ్చిన హామీలకు ప్రజల మెప్పు ఉందని, నేటి విజయానికి అదే కారణమని పవన్ చెప్పారు. మోదీపై ఢిల్లీ ప్రజలు ఉంచిన విశ్వా సానికి ప్రతీక అక్కడి ఘన విజయం అని పేర్కొన్నారు. ఈ గెలుపులో భాగస్వామ్యులైన వారందరికీ జనసేనాని అభినందనలు తెలియజేశారు.



## అవినీతి, కుంభకోణాలు, వారసత్వ, జైలు పార్టీలకు చరమగీతం పాడిన ఢిల్లీ ప్రజలు..!

### కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

భీమవరం :ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కి ఘన విజయాన్ని అందించిన ఢిల్లీ ప్రజలకు కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం భీమవరంలోని కేంద్ర మంత్రి క్యాంప్ కార్యాలయం ద్వారా ఢిల్లీలో బిజెపి విజయం పై పత్రిక ప్రకటన విడుదల చేశారు. డిల్లీలో బిజెపి విజయం కోసం అహర్నిశలు కష్టపడి దేశ రాజధానిలో కమలం జెండా ఎగరేయడమే లక్ష్యంగా పనిచేసి ఆ లక్ష్య సాధనలో అఖండ విజయం సాధించిన విజేతలకు, బిజెపి కార్యకర్తలకు కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలోనే ఢిల్లీ అభివృద్ధి చెందుతుందని అక్కడ ప్రజలు విశ్వసించారని, అవినీతిని పారద్రోలుతామని చెబుతూ అవినీతే ఎజెండా గా పరిపాలన సాగించిన అరవింద్ క్రేజీవాల్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. బీజేపీ కి సంపూర్ణమైన మద్దతు తెలిపిన ప్రజలందరికీ హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుతున్నానని అన్నారు.

రాయల్ జర్నలిజం ROYAL JOURNLISAM

# ఆకలి కేకలతో చనిపోతున్న గోవులపై అనూహ్య స్పందన...

## నిమ్మకు నీరద్దినట్లు వ్యవహరిస్తున్న రాజకీయపార్టీల నాయకులు

## అండగా నిలిచి ఆహారాన్ని అందించిన సామాన్య దాతలు...


## ఆవులను రోడ్లపైకి వదిలేసిన యజమానుల పై పురపాలకసంఘం అధికారుల చెర్యలు సున్నం .






రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 08 : రోడ్డు పై తిరిగే గోమాతల ప్రాణాలు పోవటం ఎలా ఉన్నా బాపట్ల పురపాలకసంఘం కమీషనర్ గోవులపట్ల తీసుకున్న నిర్ణయానికి మాత్రం తప్పకుండా గోవులు ప్రాణాలు వదలటం ఖాయమన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణంలో ప్రధానమైన రహదారుల పై గోవుల సంచారం రోజు రోజుకి పెరిగిపోతున్న కారణంగా ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడి ప్రజలు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి నెలకొంది. ప్రజలు గతంలో విధులు నిర్వహించిన మున్సిపల్ కమీషనర్ కు పిర్యాదు లు చేయగా స్పందించిన స్థానిక చంద్ర బాబు నాయుడు కళాక్షేత్రం వద్ద గల స్థలములో బందేల దొడ్డిలా ఏర్పాటుచేసి వీదులలో సంచరించు గోవులను ఆ ప్రాంతమునకు తరలించి గోవులకు నీరు, మేత ఏర్పటు చేసి గోవులను సంరక్షిచి సంబందిత యజమాని వచ్చిన పిదప వారి వద్ద అపరాద రుసుము వసూలు చేసి వారి గోవును వారికి అప్పగించేవారు, ఏ యజమాని రాని గోవులను శ్రీశైలం వంటి పలు ప్రాంతములలో గల గోశాలలకు తరలించేవారు. తరువాత కమీషనర్ బదలీ పై వెళ్లటం తో ఆ ప్రక్రియకు ఆటంకం ఏర్పదిండి. 2020వ సంవత్సరం లో జమ్ములపాలెం ఫ్లై ఓవర్ బ్రిడ్జి దగ్గరలో ఉన్నటువంటి హిందూ స్మశాన వాటిక ను అభివృద్ధి పరచి ఆ స్మశానవాటిక కు ఓ కమిటీ ని కుడా ఏర్పాటు చేయటం జరిగింది. కమిటీ వారు సుమారు పది గోవులను ఆ స్మశాన వాటికలో పెంచి పోషిస్తూ ఉండగా అప్పట్లో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కమీషనర్ వీదుల వెంట తిరుగు ఆవులను ఆ హిందూ స్మశాన వాటిక కు తరలించి ఆ గోవుల పోషణ నిమిత్తం కొంత ఆహారాన్ని కూడా అంది0చేవారని కమెటీ సభ్యులు తెలిపారు. ఐతే ఇప్పటి కమీషనర్ గోవులను బలవంతంగా హిందూ స్మశాన వాటిక కు తరలించి వాటి పోషణ విషం అస్సలు పట్టించుకోక పోవటం, నిలువ నీడ లేక ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ తినడానికి తిండి లేక త్రాగటానికి నీరు లేక ఎంతో దుర్భర జీవితం అనుభవించి సుమారు 12 ఆవులు ప్రాణాలు విడిచాయి. నేడు విధులు నిర్వహిస్తున్న కమీషనర్ ఇటీవల బలవంతంగా గోవులను హిందూ స్మశాన వాటిక కు తరలించి ఆ స్మశాన వాటిక కు పురపాలక సంఘం వారిచే తాళం వేయించి కనీసం గోవుల పోషణ గూర్చి ఎటువంటి చెర్యలు చేపట్టకుండా గోవులను స్మశాన వాటిక లో బం ధి0చడన్న ఆరోపణతో మున్సిపల్ కమీషనర్ తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తపరచారు. విషయం తెలుసుకున్న గోపరి రక్షణ సమితి, విశ్వహిందూ పరిషత్ వంటి పలువురు హిందూ సంఘాలు కుడా ఆగ్రహం వ్యక్తం చేశాయి. గోవుల పేరు మీద బిల్లులు పెట్టుకుంటారు కానీ వాటికి సరైన ఆహారం పెట్టాలంటే వాళ్లకి మన సు రావటం లేదని ఆ డ బ్బులు కూడా వారి ఖాతాలో వేసు కుం టున్నారని పలువురు ఆగ్ర హం వ్యక్తం చే స్తు న్నారు. ఐతే ఏ రాజ కీయ పార్టీ లు స్పం దించలేదు. లక్షల రూపా యిలు వెచ్చి ంచి మున్సిపల్ కమీషనర్ ఛాంబర్ ను ఏరా ్పటుచే సుకున్నారు, పార్టీ ప్రతిష్ట కొరకు, పార్టీ గెలుపు కొరకు కోట్లరుపాయిలు వెచ్చించిన పార్టీ నేతలు, తెలుగు తమ్ములు, తిరుపతి లడ్డు లో జరిగిన కల్తి పై హిందూ ధర్మ0 కొరకు పోరాటం చేస్తున్నాన్న జనసేన పార్టీ నాయకులు గానీ, దేశాన్ని హిందూ ధర్మాన్ని చాటి చెప్పుకుంటున్న బి.జే.పి నేతలు, ప్రతి చిన్న విషయానికి రోడ్డేకే చిన్న పాటి రాజకీయ పార్టీ నేతలు, ప్రజాసంఘాలు కానీ ఎవ్వరు స్పందించక పోవటం ఎంతో భాదాకరమని ముగా జీవుల ప్రేమికులు విమర్శలు గుప్పిస్తున్నారు. సమాచారం తెలుసుకుని స్పందించిన "బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ " ప్రదాన కార్యదర్శి బత్తుల యజ్ఞం సురేష్ వెంటనే "బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ " అధ్యక్ష్యులు, కోశాధికారి మరియు సభ్యులతో వెళ్లి స్థలాన్ని పరిశీలించి అక్కడ ఆవులకి సరైన పోషణ లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి దాతలు ద్వారా గోవులకు సరిపడే ఆహారాన్ని సేకరించి కొంత ఆహారాన్ని అందించడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్న ప్రజాహిత కన్ష్ట్రక్షన్స్ అధినేత గోపాళం వెంకటేశ్వర్లు అలియాస్ బుజ్జి తన సౌభల్యంతో గోవులకు 10 ఎకరాల గడ్డి గోవులకు అందిస్తానని ఆయన ముం దుకు వచ్చారు. అదేవిధంగా సుధీర్ బాబు అనేవ్యక్తి 10 బస్తాల తౌడును అందించారు. ఈ కార్యక్రమానికి సహకరి ంచినవారు బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీని వాసరావు, బత్తుల యజ్ఞం సురేష్, కొల్లూరు నాగేశ్వరరావు, హ్యూమన్ రైట్స్ వెంకట్, ఆర్యవైశ్య సంఘ నాయకుడు బొగ్గవరపు శివ, విన్నకోట శ్రినివసరావు, బండ్రెడ్డి గోపి, వెస్లీ, యసం రాజా రమేష్, నారాయణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.










# జనసేన పార్టీ కార్యకర్తల సంక్షేమానికి పార్టీ అధిష్టానం ఎల్లవేళలా కృషి చేస్తుంది

## కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ



కాకినాడ రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 8 :కాకినాడ గొడారిగుంటలోని రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు పంతం నానాజీ నివాసం వద్ద పంతం నానాజీ, యువనాయకులు పంతం సందీప్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కరప మండల అధ్యక్షులు బండారు మురళీ పుట్టినరోజు వేడుకలు జనసేన నాయకులు, వీర మహిళలు మధ్య ఘనంగా నిర్వహించారు. ముందుగా పంతం నానాజీ దంపతుల వద్ద బండారు మురళీ ఆశీర్వాదం తీసుకుని, అనంతరం కేక్ కట్ చేసారు. ఎమ్మెల్యే పంతం నానాజీ బండారు మురళీని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా పలువురు జనసైనికులు మాట్లాడుతూ కరప మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి బండారు మురళీ విశేషంగా కృషి చేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మురళీ పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముద్రగడ రమేష్, నీటి సంఘం అధ్యక్షులు గోవిందు రాజులు, జన సేన నాయకులు వీర మహిళలు భవాని, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా బిజెపి కార్యాలయంలో ఘనంగా విజయోత్సవ సంబరాలు

## మోడీ, అమిత్ షా, నడ్డా, శ్రీనివాస్ వర్మ చిత్రపటాలకు పాలాభిషేకం

## బాణసంచా కాల్చి, స్వీట్లు పంచిన పార్టీ నాయకులు, కార్యకర్తలు



భీమవరం: (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 8 : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో భీమవరంలోని బిజెపి నరసాపురం పార్లమెంట్ జిల్లా కార్యాలయంలో బిజెపి శ్రేణులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. శనివారం సాయంత్రం బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించిన



విజయోత్సవ సంబరాలలో మోడీ, అమిత్ షా, నడ్డా, శ్రీనివాస్ వర్మ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని జై బిజెపి జై నరేంద్ర మోడీ నినాదాలు చేసి ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో బిజెపికి 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీ ప్రజలు అధికారాన్ని అందించడం ఆనందంగా ఉందని, ప్రధాని మోడీ సమర్థవంతమైన పాలన చూసి అభివృద్ధి సంక్షేమం కోసం తిరిగి బిజెపికే పట్టం కట్టారని ఆమె అన్నారు. కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం నిర్వహించిన బీజేపీ అసెంబ్లీ అభ్యర్థులు భారీ మెజార్టీ తో విజయం సాధించారని అన్నారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కలిదిండి వినోద్ వర్మ మాట్లాడుతూ అవినీతి, కుంభకోణాలు, వారసత్వ, జైలు పార్టీలకు చరమగీతం పాడిన ఢిల్లీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోర రామ్మూర్తి, రావుల సుధా, ఉన్నమట్ల కబర్ధి, ఓబిలిశెట్టి ప్రసాద్ రావు, ఏడుకొండలు, షేక్ మొహిద్దీన్, గోవర్ధన్, పవన్ తదితరులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మలబార్‌లో "బ్రైడల్ జ్యువెలరీ షో



**ఏలూరు**(రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 8 నవ వధువుల కోసం కళాత్మకంగా రూపొందించిన ఆభరణాలను మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్, అందిస్తుందని కడియాల విజయలక్ష్మి, తెలిపారు. స్థానిక కొత్త బస్టాండ్ వద్ద గల మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ నందు బ్రైడల్ అఫ్ ఇండియా షో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కడియాల విజయలక్ష్మి, జాగాని సంతోషి, గొట్టుముక్కల యాని లు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, అతిపెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమ ండ్స్, తమ "బ్రైడల్ జ్యువె లరీ షో"ని ఫిబ్రవరి 08 నుండి ఫిబ్రవరి 15 వరకు కొనసాగు తుం దన్నారు. కొత్త అందచందాలతో విస్మయపరిచే ఆభరణాల సేకరణలను ఈ షోలో భాగంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రదర్శనకు ఏర్పాటు చేశా రన్నారు. ఈ షోను చూసిన తదుపరి కొనాలనుకున్న వస్తువుకు మరొక వస్తువు జత చేసి కొనాలనిపించేలా ఉన్నాయన్నారు. అనంతరం షోరూం స్టోర్ హెడ్ సుహైబ్ మాట్లాడుతూ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ..నందు భారతీయ వారసత్వ ఆభరణాలు, హస్త కళారూపాల ఆభరణాల బ్రాండ్ 'డివైన్', వజ్రాభరణాల బ్రాండ్ 'మైన్', అన్ కట్ వజ్రాభరణాల బ్రాండ్ 'ఎరా' వంటి ఆభరణాలు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ పెట్టింది పేరన్నారు. స్పెషల్ ప్రివిలేజ్ ఫర్ వేడింగ్ పర్చేజ్ పై అత్యద్భుతమైన ఆఫర్లను అందించడం జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక ఆఫర్లు దాదాపు 25% తగ్గింపు ధరలతో బ్రైడల్ జ్యువెలరీ షో లో అమ్మకాలు సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం మేనేజర్ ప్రేమ్, చిలకపాటి రాజు, అనిల్, రాములు, ఆభరణాల కొనుగోలుదారులు సౌజన్య, బండ్ల ధనలక్ష్మి, అమీనా తదితరులు పాల్గొన్నారు

# ఆలయ పునః ప్రతిష్ఠ ఎంతో ఆనందంగా ఉంది



కాకినాడ రూరల్ (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 8 : 60 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ భూతలీల అలివేలు మంగా సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ పునఃప్రతిష్ఠా కార్యక్రమం తమ చేతుల మీదుగా నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని భాజపా ,జీఎస్ఆర్ కన్ స్ట్రక్షన్స్ అధినేత గీసాల శ్రీనివాసరావు పేర్కొన్నారు.కాకినాడ ఇంద్రపాలెం రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ భూతలీల అలివేలు మంగా సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ పునఃప్రారంభ కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు గీసాల శ్రీనివాసరావు బుజ్జమ్మ దంపతుల చేతుల మీదుగా పూజాది కార్యక్రమాలు,హోమం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి , ఎమ్మెల్యే తనయుడు,జనసేన పార్టీ యువ నాయకులు పంతం సందీప్ ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా గీసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సుమారు 60 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమం తమ చేతుల మీద జరగడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 1965 సంవత్సరంలో స్థాపించబడిన ఈ దేవాలయం రోడ్డు విస్తరణలో భాగంగా కొంతమేర పక్కకు జరపడం జరిగిందని, తదుపరి కొంత కాలానికి ఆలయం శిథిలావస్థకు చేరడంతో భక్తులు, దాతలు, ప్రజాప్రతినిధుల సహకారంతో మరల నూతన ఆలయాన్ని పునఃనిర్మించుకుని నేడు స్వామి వారికి ప్రాణ ప్రతిష్ఠ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు మాట్లాడుతూ శాస్త్రోక్తంగా పూజాది కార్యక్రమాలు, హోమాలు నిర్వహించి స్వామి వారికి ప్రాణప్రతిష్ఠ చేయడం జరిగిందని,ఆలయ పునఃనిర్మాణం పురస్కరించుకుని వేలమందికి అన్నప్రసాద వితరణ చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రౌతులపూడి లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సర్వసభ్య సమావేశం



ప్రత్తిపాడు (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 8 : శాసనసభ్యులు వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు రౌతులపూడి ( మండలం) శ్రీ భవాని కన్వెన్షన్ హాల్ నందు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మెట్ల రమణబాబు మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖరము కి మొదటి ప్రాధాన్యత ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కొనసాగుతుందని, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి రాష్ట్ర యువతకి పెద్ద సంఖ్యలో కల్పించాలి అనే ప్రధాన లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అందులో భాగంగానే దావోస్ వేదికగా జరిగిన సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు అనేక మంది పారిశ్రామికవేత్తలను ఆహ్వానించడం జరిగిందన్నారు. రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపాలి అని ఏకైక లక్ష్యంతో చంద్రబాబు పనిచేస్తున్నారని అన్నారు. ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న రాజశేఖరము సామాన్య కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి, సేవ భావం గల అలాంటి వారిని ఎంపిక చేసుకోవడం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం చూపించే వీలు కలుగుతుందని అన్నారు. రాజశేఖరము మొదటి ప్రాధాన్యత ఓటేసి, తద్వారా ఎన్డీఏ ప్రభుత్వం పనితీరుకు మద్దతు ప్రకటించాలని ఈ సందర్భంగా కోరారు.. కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి కన్వీనర్ సింగిల్ దేవి సత్తిరాజు, మండల పార్టీ అధ్యక్షులు తమరాల సత్యనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పైలా సాంబశివరావు, ఎంపీపీ గంటిమళ్ళ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# రాజ్యాంగ పరిరక్షణకు న్యాయవాదులు నడుం బిగించాలి

## సుప్రీంకోర్టు న్యాయవాది, ఐ ఎల్ ఏ జాతీయ అధ్యక్షులు చింతల శ్రీకాంత్



కాకినాడ (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 8 : రాజ్యాంగ అమలులో పాలకుల నిర్లక్ష్య వైఖరి కారణంగా రాజ్యాంగ పరిరక్షణలో న్యాయవాదులు నడుం బిగించాలని సుప్రీంకోర్టు న్యాయవాది ఐ ఎల్ ఏ జాతీయ అధ్యక్షులు చింతల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ జిల్లా సమావేశం కాకినాడ కోర్టుల ప్రాంగణంలో శనివారం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సుప్రీంకోర్టు న్యాయవాది శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని సమాజానికి అందించడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. ఐ ఎల్ ఏ రాష్ట్ర అధ్యక్షులు జి శాంత కుమార్ మాట్లాడుతూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు సామాజిక సమస్యల పరిష్కారం దిశగా ఐఎల్ఏ కృషి చేస్తుందన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బాబ్జి మాట్లాడుతూ సామాన్యులకు మెరుగైన న్యాయం అందించేందుకు న్యాయవాదులు కృషి చేయాలన్నారు సభకు అధ్యక్షత వహించిన న్యాయవాది టీ పృథ్వీరాజ్ మాట్లాడుతూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం సంక్షేమం కోసం ఐఎల్ఏ కృషి చేస్తుందన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్తింటి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలలో చట్టాల పట్ల అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జవహర్ అలీ పిల్లి శ్రీనివాస్ జయలక్ష్మి పితాని శ్రీనివాస్ సయ్యద్ సాలార్ ప్రసన్నకుమార్ జేవీ రమణ సునీత తదితరులు పాల్గొన్నారు

ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా టీ పృథ్వీరాజ్

ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఐఎల్ఏ జిల్లా సమావేశంలో జిల్లా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు జి శాంత కుమార్ నియమించారు. ఐ ఎల్ ఏ ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా టీ పృథ్వీరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పితాని వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులుగా కోలా శ్రీహరిరావు, కార్యదర్శిగా వందే విజయ రాజ్ కుమార్, కోశాధికారిగా జేవీ రమణ లతో కార్యవర్గాన్ని నియమించారు.

# ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టులు.. తెలంగాణకు చెందిన వారు ఎంత మంది ఉన్నారంటే..?



హైదరాబాద్: ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో తెలంగాణకు చెందిన మావోయిస్టుల లెక్క తేలింది. గత కొంత కాలంగా భద్రతా బలగాలు జరుపుతన్న కాల్పుల్లో చాలా మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోగా.. మరికొందురు లొంగిపోయారు. ప్రస్తుతం అక్కడ వెయ్యి లోపే మావోయిస్టులు ఉండగా.. వారిలో తెలంగాణకు చెందిన వారు 90 మంది ఉన్నట్లు రాష్ట్ర నిఘా వర్గాలు వెల్లడించాయి.ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మావోయిస్టులకు పెట్టనికోట. గతంలో తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, ఏపీ సరిహద్దుల్లోని అటవీ ప్రాంతాల్లో ఎక్కువగా మావోయిస్టులు ఉండేవారు. అయితే ప్రస్తుతం వారికి ఏకైక స్థావరంగా దండకారణ్యం మిగిలిపోయింది. ప్రస్తుతం అక్కడే మావోయిస్టుల అలికిడి కాస్త ఎక్కువగా ఉంది. మిగతా చోట్ల కూడా మావోయస్టులు ఉన్నా.. దండకారణ్యంలో మాత్రం పెద్ద ఎత్తున నక్సల్స్ పాగా వేశారు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులపై ఉక్కుపాదం మోపుతున్నారు. వేల సంఖ్యలో భద్రతా బలగాలు దండకారణ్యాన్ని చుట్టుముట్టి వారిని మట్టు పెడుతున్నారు. లేటెస్ట్ టెక్నాలజీ సాయంతో విరుచుకుపడుతుండటంతో మావోయిస్టులు అల్లాడిపోతున్నారు. గత ఏడాది వివిధ ప్రాంతాల్లో జరిగిన ఎన్‌కౌంటర్లలో 287 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. 800 మందికిపైగా లొంగిపోయారు. ఏడాది కాలంలోనే మావోయిస్టుల సంఖ్య వెయ్యికిపైగా తగ్గిపోయింది.ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో తెలంగాణకు చెందిన చెందిన మావోయిస్టుల లెక్క లేతింది. నాయకులు, సభ్యులు కలిపి రాష్ట్రానికి చెందిన 90 మంది మాత్రమే ఛత్తీస్‌గఢ్‌లో ఉన్నట్లు రాష్ట్ర నిఘా వర్గాలు లెక్కకట్టాయి. కేంద్ర కమిటీతోపాటు అనేక కీలక కమిటీల్లో ఈ 90 మంది బాధ్యతలు నిర్వర్తిస్తున్నట్లు గుర్తించారు. ప్రస్తుతానికి వీరు సురక్షితమైన ప్రాంతాల్లో, ఉన్నట్లు వెల్లడిస్తున్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీలోని 13 మంది సభ్యుల్లో 11 మంది తెలుగువారే ఉన్నారు. వీరిలో కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాళ్ల కేశవరావు, సుధాకర్‌లు ఏపీకి చెందిన వారు. మిగతా 9 మంది కూడా తెలంగాణ వారే కావటం గమనార్హం. సీనియార్టీపరంగా తెలంగాణకు చెందిన మావోయిస్టులే ఎక్కువ మంది కేంద్ర కమిటీలో ఉన్నారు. అనేక రాష్ట్ర కమిటీలకు వీరే ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి.అయితే వీరిలో చాలా మందికి వయస్సు మీద పడటం, ఇతర అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. వీరి కదలికలే ప్రస్తుతం కష్టంగా ఉన్నాయని నిఘా వర్గాల ద్వారా తెలిసింది. రానున్న రోజుల్లో భద్రతా బలగాలు ఇంకాస్త ఉద్ధృతంగా దాడులు చేయవచ్చుని వారు అంచనా వేస్తున్నారు. ఇక ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న మావోయిస్టులు- భద్రతా బలగాల పోరాటం తెలంగాణపైనా ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో ఎట్టిపరిస్థితుల్లోనూ వీరు మళ్లీ రాష్ట్రంలోకి చొరబడకుండా సరిహద్దుల్లో తెలంగాణ పోలీసులు నిరంతరం కూంబింగ్ నిర్వహిస్తున్నారు.

# ఏపీలో రైలు ప్రయాణికులకు ముఖ్య గమనిక..



అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో రైల్వే అధికారులు పలు రైళ్లను రద్దు చేయగా.. మరికొన్నిటిని దారి మళ్లించారు. ఆయా రైళ్లు వెళ్లే రూట్లను బట్టి దారి మళ్లించారు.. కొన్నిటిని పూర్తిగా రద్దు చేశారు, మరికొన్ని రైళ్లు ఆలస్యంగా నడుస్తాయని అధికారులు తెలిపారు. గుంతకల్లు మీదుగా పలు రైళ్లను దారి మళ్లించారు అధికారులు. నూజివీడు-వట్లూరు-ఏలూరు మధ్య, ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద నాన్ ఇంటర్‌లాకింగ్ పనులు కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో రైలు ప్రయాణికులకు ముఖ్య గమనిక.. రైల్వే అధికారులు పలు రైళ్లను దారి మళ్లించినట్లు తెలిపారు. తెలంగాణలోని ఖమ్మం రైల్వే స్టేషన్ సమీపంలో జరుగుతున్న నాన్ ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా నాలుగు రైళ్లను గుంతకల్లు మీదుగా దారి మళ్లించినట్లు రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10, 15, 17 తేదీల్లో హజ్రత్ నిజాముద్దీన్-కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్ (12642) రైలు విజయవాడ-గూడూరు సెక్షన్ ద్వారా కాకుండా బలార్షా, కాజీపేట, కాచిగూడ, డోన్, గుంతకల్లు, రేణిగుంట, చెన్నై మీదుగా మళ్లించారు.ఈనెల 11, 18 తేదీల్లో హజ్రత్ నిజాముద్దీన్-ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ (నంబర్ 12646) రైలు, ఈనెల 14న హజ్రత్ నిజాముద్దీన్-త్రివేండ్రం ఎక్స్‌ప్రెస్ (12644) రైలు, ఈనెల 10, 17 తేదీల్లో ఇండోర్-త్రివేండ్రం ఎక్స్‌ప్రెస్ (22645) రైలును బలార్షా, ఖాజీపేట్, కాచిగూడ, డోన్, గుంతకల్లు, రేణిగుంట, చెన్నై మార్గంలో మళ్లిస్తామని రైల్వే అధికారులు తెలిపారు.ఈ నెల 6న షోలాపూర్-తిరుపతి (వయా గుంతకల్లు) వెళ్లే ప్రత్యేక రైలు ( 01437)ను విజయపుర-గదగ్-హొూస్పేట-బళ్లారి-గుంతకల్లు మీదుగా మళ్లించారు. గుంతకల్లు రైల్వే డివిజన్‌లో జరుగుతున్న నాన్ ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 7వ తేదీ ఔరంగాబాద్-తిరుపతి ఎక్స్‌ప్రెస్ ( 17621) ను తాండూరు-ఆదోని మీదుగా కాకుండా వికారాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ, డోన్, గుంతకల్లు మీదుగా దారి మళ్లించారు. ఈ నెల 6, 7, 8 తేదీల్లో గుంతకల్లు మీదుగా వెళ్లే కన్యాకుమారి-పుణె ఎక్స్‌ప్రెస్ (16382)ను గంటన్నర ఆలస్యంగా నడుపుతున్నట్లు తెలిపారు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి జర్నీ ప్లాన్ చేసుకోవాలన్నారు. విజయ వాడ డివిజన్‌లో కూడా పలు రైళ్లను దారి మళ్లించారు.. కొన్నిటిని రద్దు చేశారు. నూజివీడు-వట్లూరు-ఏలూరు మధ్య ఆటోమేటిక్ సెక్షన్ కోసం జరుగుతున్న నాన్-ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 8న ఆరు రైళ్లను తాత్కాలికంగా రద్దు చేసి.. 7, 8వ తేదీల్లో 13 రైళ్లను దారి మళ్లించారు. అలాగే ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద నాన్ ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా ఏకంగా 30 రైళ్లను వేర్వేరు తేదీల్లో రద్దు చేశారు.

# ఏపీలో విద్యార్థులకు శుభవార్త.. ఒక్కొక్కరికి రూ.12వేలు, చంద్రబాబు ఆదేశాలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. వ్యవసాయ, పశువైద్య విద్యార్థుల స్కాలర్‌షిప్‌లకు సంబంధించి కీలకప్రకటన చేశారు. సీఎం సచివాలయంలో అధికారులతో సమీక్ష చేశారు.. పలు కీలక సూచనలు చేశారు. అలాగే మరికొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య యూనివర్శిటీల్లో పనిచేసే ఉద్యోగుల పదవీ విరమణ వయసు 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది . మరికొన్ని నిర్ణయాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ, పశువైద్యను చదివే విద్యార్థులకు తీపికబురు చెప్పింది. ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయ, అనుబంధ రంగాలపై అమరావతిలోని సచివాలయంలో అధికారులతో సమీక్ష చేశారు. ఈ మేరకు తీసుకున్న నిర్ణయాలు, సీఎం సూచనలను.. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య విశ్వవిద్యాలయాల్లో పనిచేసే ఉద్యోగుల పదవీ విరమణ వయసు 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే వ్యవసాయ, పశువైద్య విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను రూ.7వేల నుంచి రూ.10వేలు.. పీజీ విద్యార్థులకు రూ.12 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు.రాష్ట్రంలో సన్న రకాల వరి సాగును ప్రోత్సహించేందుకు.. సన్న రకాలను పండించే రైతులకు ప్రత్యేక బోనస్ ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందిస్తున్న బియ్యంలో ఎక్కువగా రీసైక్లింగ్ అవుతుండటంతో వారికి సన్న రకాల బియ్యాన్ని పంపిణీ చేయాలనే ఆలోచన ఉంది. ఈ మేరకు దానికి తగిన విధంగా ఆయా వరి రకాల సాగుకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి.. ఒకవేళ అంతకంటే ధఱ తగ్గితే వెంటనే ప్రభుత్వం ద్వారా సేకరించాలి అన్నారు.రాష్ట్రంలో యాదవ, కురబలకు బీసీ కార్పొరేషన్ ద్వారా రాయితీపై గొర్రెలు, మేకల పంపిణీ దిశగా అడుగులు వేస్తున్నారు.. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఆయిల్‌పామ్ విస్తరణ చేయాలని.. అలాగే అంతరపంటగా కోకో సాగుకు ప్రోత్సాహం అందించాలని నిర్ణయించారు. అలాగే అంతరపంటలు సాగు చేసే రైతులకు అధిక ప్రోత్సాహకాలు ఇవ్వాలని కూడా ముఖ్యమంత్రి సూచనలు చేశారు. చిరుధాన్యాలు సాగు చేసే రైతులకు చేయూత, రాయితీలు ఇవ్వాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు బజార్లలో పండ్లు, పూలు, కూరగాయల నిల్వకు సబ్జీ కూలర్లను 50% రాయితీపై అందజేయాలని కూడా నిర్ణయించారు. రాష్ట్రంలో జూన్‌లోనే నారుమళ్లకు సాగు నీరు విడుదల చేయాలి అన్నారు.రైతులు, శాస్త్రవేత్తల భాగస్వామ్యంతో వర్క్‌షాపులు.. ఆక్వా, ఉద్యాన, పశు సంవర్థక రంగాల వారీగా సెమినార్లు నిర్వహించాలని చంద్రబాబు సూచించారు. ఉపాధిహామీ పథకంలో ఉద్యాన రంగానికి ఎక్కువ నిధులు.. ఈ ఏడాది రూ.200 కోట్లతో పనులు చేపట్టాలన్నారు. రాయలసీమను ఉద్యాన హబ్‌గా డెవలప్ చేయాలని.. అనంతపురం జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలన్నారు. డ్రాగన్, అవకాడో వంటి పంటల సాగును ప్రోత్సహించాలన్నారు. ఆక్వా జోన్/ వెలుపల చెరువులు తవ్వాలంటే అనుమతులు కచ్చితంగా తీసుకోవాల్సిందే.. అనుమతి లేకపోతే జరిమానా విధిస్తారని తెలిపారు. మొత్తం మీద రైతుల కోసం ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

# ఏపీలో ఈ పథకం గురించి తెలుసా.. ఒక్కొక్కరికి రూ.1.15 లక్షలు, ప్రతి నెలా రూ.200 ఇస్తారు!



అమరావతి : ఏపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల కోసం పథకాలను అమలు చేస్తోంది. తాజాగా వారి కోసం కేంద్ర పథకాన్ని అనుసంధానం చేసి మరో పథకాన్ని తీసుకొచ్చింది. పీఎం సూర్యఘర్ పథకం కింద ఎస్సీ, ఎస్టీల ఇళ్లకు 2 కిలో వాట్ల సోలార్ ప్యానల్స్‌ను అందిస్తోంది.. రూ.1.15 లక్షలు విలువైన ఈ సోలార్ ప్యానల్స్‌ను పూర్తిగా ఉచితంగా అందిస్తారు.. ఆ పథకం వివరాలు లా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పీఎం సూర్యఘర్ పథకం అమలుకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన 20.10 లక్షల విద్యుత్ కనెక్షన్లకు ఉచితంగా పీఎం సూర్యఘర్ పథకం కింద 2 కిలో వాట్లు (ఒక్కో ఇంటిపై) సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. లబ్ధిదారులు రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు.. ప్రభుత్వమే ప్రతి నెలా కొంత మొత్తాన్ని లీజు రూపంలో లబ్ధిదారులకు చెల్లిస్తుంది. ఈ మేరకు ప్రభుత్వం సర్వే పూర్తి చేసి.. ప్రతి నెలా ఆన్‌లైన్‌లో దరఖాస్తుల్నిరిజిస్టర్ చేసేలా చర్యలు మొదలు పెట్టింది. ఈ మేరకు రాష్ట్రం పంపించిన ప్రతిపాదనను కేంద్రం ఆమోదించింది.. రాయితీ విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సోలార్ ప్యానల్స్ నిర్వహణ బాధ్యతలను డిస్కంలకు అప్పగించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్యానల్స్ ద్వారా 2,412 మెగావాట్ల సౌర విద్యుత్ అదనంగా అందుబాటులోకి వస్తుందని అంచనా వేస్తోంది ప్రభుత్వం.వాస్తవానికి ఒక్కో ఇంటిపై 2 కిలోవాట్ల సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయాలంటే రూ.1.15 లక్షలు ఖర్చవుతుందని అంచనా. అందులో కేంద్రం పీఎం సూర్యఘర్ పథకం కింద రూ.60వేల రాయితీ ఇస్తున్న సంగతి తెలిసిందే.. ఆ మిగిలిన రూ.55వేలను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. మొత్తం రూ.వెయ్యి కోట్ల వరకు ఏపీ సర్కార్‌పై భారం పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ పథకం కింద నెలకు 200 యూనిట్లు ప్రభుత్వం అందిస్తోంది. ఈ ఉచిత విద్యుత్ పథకం అమలుకు ప్రతి నెలా రూ.200 కోట్లను సబ్సిడీగా డిస్కంలకు చెల్లించాలి.రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై దశలవారీగా సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా.. సబ్సిడీ కింద చెల్లిస్తున్న మొత్తాన్ని ప్రాజెక్టు అమలుకు చేయాలని ఆలోచన చేస్తోంది. ప్రభుత్వం ఈ పథకం కోసం జిల్లాల వారీగా కాంట్రాక్టర్లను ఎంపిక చేయాలని ఆలోచన చేస్తోంది ప్రభుత్వం. త్వరలో టెండర్లు ఆహ్వానించి ఎంపికచేసిన సంస్థలు సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయడంతో పాటు, ఐదేళ్ల పాటూ వాటి నిర్వహణ బాధ్యతలు తీసుకోవాల్సి ఉంటుంది. డిస్కంలు తర్వాత 12 ఏళ్ల పాటు నిర్వహణ బాధ్యతలను పర్యవేక్షించేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ నిర్వహణకు అయ్యే మొత్తాన్ని డిస్కంలు భరించేలా ప్రాజెక్టును అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా వచ్చే అదనపు విద్యుత్‌ను డిస్కంలు ఉచితంగా పొందుతాయి.. ఈ ప్రకారం డిస్కంలకు, లబ్ధిదారులకు ఆర్థికంగా ప్రయోజనం ఉంటుందని భావిస్తున్నారు.సోలార్ ప్యానల్స్‌తో వచ్చే విద్యుత్ ఉచితంగా ఇవ్వడంతోపాటు, లీజు రూపేణా అదనపు ఆదాయాన్ని ప్రభుత్వం సమకూర్చాల్సి ఉంటుంది. లబ్ధిదారుడు ఒక్కొక్కరికి సుమారు 200 చదరపు అడుగుల స్థలం కావాలి.. ఇంటి పైకప్పును వినియోగించుకున్నందుకు చదరపు అడుగుకు రూపాయి చొప్పున లీజు రూపేణా ప్రభుత్వం చెల్లిస్తుంది. అంటే ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో పాటు.. ప్రతి నెలా రూ.200 చొప్పున అదనపు ఆదాయం కూడా ఇస్తారు. ఒకవేళ ఎవరికైనా పైకప్పు అనుకూలంగా లేకపోతే.. ప్రత్యామ్నాయంగా వాటి ఏర్పాటుకు అంగీకరించేవారితో ఒప్పందం చేసుకోనున్నారు. రెండు కిలోవాట్ల సోలార్ ప్యానల్ ద్వార నెలకు దాదాపు 240 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది.. ఇందులో లబ్ధిదారుడు వినియోగించుకుకోగా మిగిలిన విద్యుత్ గ్రిడ్‌కు అందుతుంది. ఆ విద్యుత్‌ను డిస్కంలు వినియోగించుకుంటాయి.. ఇలా చూస్తే ప్రతి లబ్ధిదారుడు గరిష్ఠంగా 200 యూనిట్ల వినియోగించుకున్నాడని అనుకున్నా.. నెలకు 80.4 ఎంయూల విద్యుత్ డిస్కంలకు అందుతుందని అంచనాలు వేస్తున్నారు.

# ఏపీలో కొత్తగా నేషనల్ హైవే.. ఈ రూట్‌లో ఆరు లైన్లుగా, ఆ జిల్లా రూపురేఖలు మారాయి



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో రోడ్డు ప్రాజెక్టు పనులు వేగవంతం అయ్యాయి. నేషనల్ హైవేలు, ఇతర రోడ్లు, బైపాస్‌లు ఇలా నిర్మాణ పనుల్లో స్పీడ్ పెంచారు. ఈ క్రమంలో త్వరలోనే చిత్తూరు జిల్లా కేంద్రం చుట్టూ కొత్త రోడ్లు అందుబాటులోకి రానున్నాయి. 4, 6, 8 వరసలుగా చేపట్టిన ఈ రోడ్లకు సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. వీటితో జిల్లా కేంద్ర ముఖచిత్రమే మారిపోయేలా ఉంది. ఆ రోడ్ల వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ హైవేలతో పాటూ మిగిలిన రోడ్లు, బైపాస్‌లు, ఫ్లై ఓవర్ల పనులు వేగవంతం అయ్యాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత జిల్లా చిత్తూరులో రోడ్లను పూర్తి చేయడంపై ఫోకస్ పెట్టారు. చిత్తూరు జిల్లా కేంద్రం చుట్టూ త్వరలోనే కొత్త రోడ్లు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. 4, 6, 8 వరసలుగా చేపట్టిన పనుల్లో స్పీడ్ పెంచారు. ఈ రోడ్లు అందుబాటులోకి వస్తే తమిళనాడు, కర్ణాటకకు కనెక్టివిటీ మరింత పెరగనుంది. బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్ వే చిత్తూరు కేంద్రంగా గతంలోనే నిర్మాణం చేస్తున్నారు.. ఈ రోడ్డు పనులు వేగవంతం చేశారు. ఈ ఏడాది డిసెంబర్‌లోపు పూర్తి చేయాలని భావిస్తున్నారు. అలాగే కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ నుంచి సరకును నేరుగా పోర్టుకు తీసుకెళ్లేందుకు చిత్తూరు-తచ్చూరు మధ్య ఆరు వరుసల రోడ్డు వేస్తున్న సంగతి తెలిసిందే. ఈ రోడ్డు త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఈ మార్గంలోనే కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లను అనుసంధానం చేస్తూ నిర్మిస్తున్న మరో రోడ్డు కూడా చిత్తూరు జిల్లాలో 80 కిలోమీటర్ల మేర నిర్మిస్తుండగా.. ఆ పనులు కొనసాగుతున్నాయి. చిత్తూరు శివారు చీలాపల్లి, బైరెడ్డిపల్లె వద్ద మాత్రమే జుశుఖ, జుచీు మార్గాలు ఇచ్చారు. చిత్తూరు జిల్లాలో రూ.3,800 కోట్లతో జరుగుతున్న చిత్తూరు- తచ్చూరు హైవే ఈ ఏడాది జూన్ నుంచి అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు.చెన్నై-బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నాలుగు లైన్ల నిర్మాణానికి రూ.17,930 కోట్లు వ్యయం చేశారు. తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య దాదాపు నిర్మాణం ముగింపు దశకు వస్తోంది. ఈ ఐడాది డిసెంబర్ నాటికి రహదారి పూర్తి స్థాయిలోఅందుబాటులోకి వస్తుందంటున్నారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ వే ఆంధ్రప్రదేశ్‌లో 65కిలో మీటర్లు, మిగతా 105కిలో మీటర్లు, కర్ణాటకలో మొత్తం 110 కిలోమీటర్లు ఉంది. ప్రస్తుతం చెన్నై-బెంగళూరు మధ్య దూరం 360కిలో మీటర్లు ఉంటే.. ఈ కొత్త గ్రీన్‌ఫీల్డ్ హైవే అందుబాటులోకి వస్తే.. దాదాపు 80కిలోమీటర్ల దూరం తగ్గుతుందంటున్నారు. బెంగళూరు నుంచి చెన్నైకు కేవలం ఐదు గంటల్లో వెళ్లొచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో 65కిలోమీటర్లలో వెంకటగిరి, పలమనేరు, బంగారుపాలెం, చిత్తూరు, రాణిపేట్ మీదుగా తమిళనాడులోకి వెళుతుంది. తమిళనాడులో శ్రీపెరంబూర్, నుంచి చెన్నైకు వెళ్లొచ్చు.

# విజయసాయిరెడ్డి -షర్మిల భేటీ వెనుక సీక్రెట్ ఏంటి.. ఓపెన్ అయిన షర్మిల



అమరావతి : ఏపీలో మాజీ వైసీపీ నేత విజయసాయి రెడ్డి వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. మాజీ సీఎం జగన్ కు అత్యంత సన్నిహితుడిగా పేరొందిన సాయిరెడ్డి.. పార్టీకి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడం హాట్ టాపిక్ గా మారింది. ఈ క్రమంలోనే ఆయన జగన్ సోదరి, కాంగ్రెస్ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో భేటీ కావడం సంచలనంగా మారింది. హైదరాబాద్‌లో షర్మిల ఇంటికి వెళ్లి.. దాదాపు 3 గంటలపాటు సమావేశం అయ్యారు. తాజాగా విజయ సాయిరెడ్డితో భేటీ గురించి షర్మిల స్పందించారు. విజయసా యిరెడ్డితో చాలా విషయాలు మాట్లాడానని.. ఆయన జగన్ వల్ల పడిన ఇబ్బందుల్ని చెప్పారని షర్మిల వ్యాఖ్యానించారు. షేర్లు తనకే చెందాలని, తనపై, తన తల్లిపై జగన్ కేసు పెట్టారని గుర్తు చేశారు. అప్పట్లో తాను చెప్పిన మాటలు అబద్ధాలు అని జగన్.. విజయసాయిరెడ్డితో చెప్పించారన్నారు. సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి మాటలు అసత్యం అని చెప్పారు. విజయసా యిరెడ్డిని పిలిపించి 40 నిమిషాల పాటు.. ఎలా చెప్పాలి, నాకు వ్యతిరేకంగా ఏం మాట్లాడాలో జగనే చెప్పారు. అంత చెప్పినా విజయసాయి రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టకపోవడంతో జగన్ ఆయనపై సీరియస్ అయ్యారట. ఆ విషయాలన్నీ విజయసా యిరెడ్డి నాకు చెప్పారు. అవి విన్నాక నాకు ఏడుపొచ్చేసిందని వైఎస్ షర్మిల వివరించారు.మరోవైపు జగన్ ఇటీవల క్యారెక్టర్ గురించి పెద్ద పెద్ద డైలాగులు చెబుతున్నారు. అసలు క్యారెక్టర్ అంటే ఏమిటో జగన్ మరిచిపో యారు. వైఎస్ కోరికకు భిన్నంగా అబద్ధం చెప్పాలని విజయసాయిపై ఒత్తిడి చేశారు. నా పరువు పోతుంది.. వదిలేయండి అన్నా.. అని చెప్పినా జగన్ ఊరుకో లేదు. ఏ అబద్ధం ఎలా చెప్పాలో జగన్ చెబితే.. విజయసా యిరెడ్డి రాసుకు న్నారట.జగన్, అతని భార్య ఎంత దిగజారి పోయారో బైబిల్ ముందు కూర్చుని ఆలోచన చేయాలన్నారు. దెయ్యాలు వేదాలు వల్లిస్తే ఎంత అసహ్యంగా ఉంటుందో.. జగన్ చెబితే అలా ఉంది. జగన్‌కు విశ్వసనీయత, విలువలు ఏ మాత్రం లేవని ఫైర్ అయ్యారు. విజయసాయి రెడ్డి ప్రయాణం ఏమిటో తనకు తెలియదని షర్మిల స్పష్టం చేశారు. దీంతో ఓ వైపు అధికారంలో ఉన్న కూటమి.. మరోవైపు సొంత చెల్లితో వైరంతో నలిగిపోతున్న జగన్ కి.. అత్యంత ఆప్తులు కూడా దూరం కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# నాకేమీ తెలియదు.. నేనేమీ చూల్లేదు- ఇలా చెబితే ఎలా తల్లీ



న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆసక్తికరంగా వెలువడుతోన్నాయి. బీజేపీ ప్రభంజనం కనిపించింది. ఆ పార్టీ అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో ఆధిక్యతలో ఉన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ వెనుకపడినట్టే. ఇక కాంగ్రెస్ పార్టీలోనూ ఇదే పరిస్థితి నెలకొంది.మొత్తం 70 నియోజకవర్గాలు ఉన్నాయి ఢిల్లీ అసెంబ్లీలో. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావాల్సిన మేజిక్ ఫిగర్.. 36. 2013లో తలి సారిగా దేశ రాజధానిలో జెండా పాతింది ఆమ్ ఆద్మీ పార్టీ. ఇప్పటివరకూ చెక్కు చెదరలేదా పార్టీ ఓటుబ్యాంక్. ఇప్పుడు ఫలితం తిరగబడే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. దీనికి అనుగుణంగా ఫలితాలు వెలువడుతున్నాయి. క్లీన్ స్వీప్ దిశగా సాగుతోంది బీజేపీ.ముఖ్యమంత్రి ఆతిషి, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా సహా ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన పలువురు కీలక అభ్యర్థులు వెనుకంజలో నిలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. 2020 తరహాలో ఈ ఎన్నికలు ఏకపక్షంగా ఉండబోవనే సంకేతాలను ఇచ్చినట్టయింది.వెనుకంజలో ఉన్న కీలక అభ్యర్థుల్లో.. అరవింద్ కేజ్రీవాల్- న్యూఢిల్లీ, అతిషి- కల్కాజీ, మనీష్ సిసోడియా- జంగ్‌పురా, దుర్గేష్ పాఠక్- రాజీందర్ నగర్, మంత్రి గోపాల్ రాయ్- బాబర్‌పూర్, మనోజ్ త్యాగి- కరావల్ నగర్, అనిల్ ఝా- కిరాలీ, దినేష్ మొహానియా - సంగం విహార్, వినయ్ మిశ్రా- ద్వారకా.. వంటి ఆప్ అభ్యర్థలు ఉన్నారు.కాంగ్రెస్ పార్టీ బోణీ కొట్టడం కూడా గగనమైంది ఈ ఎన్నికల్లో. ఈ ఎన్నికల్లో కూడా జీరో కావడం దాదాపుగా ఖాయంగా కనిపిస్తోంది. ఒక దశలో హస్తినాపురిలో ఒక వెలుగు వెలిగింది కాంగ్రెస్ పార్టీ. దివంగత మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ సారథ్యంలో హ్యాట్రిక్ సైతం కొట్టింది కాంగ్రెస్. ఇప్పుడా పార్టీ- ఒక్క సీటు కూడా గెలుచుకోలేని దుస్థితిలో పడింది.కాంగ్రెస్ ఓటు బ్యాంక్ మొత్తం కూడా ఆమ్ ఆద్మీ పార్టీకి మళ్లిందనేది ఇక్కడ స్పష్టమౌతోంది. 2013లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ చేతిలో దారుణంగా ఓడిపోయిన తరువాత కాంగ్రెస్ ఇక కోలుకోలేకపోయింది. ఇప్పటికీ కోమాలోనే ఉంటూ వస్తోంది. ఈ ఎన్నికల పట్ల కొద్దో గొప్పో ఆశలు ఉన్నప్పటికీ- అది అడియాశే అయిందని ఫలితాలు స్పష్టం చేస్తోన్నాయి.ఈ పరిణామాలపై అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, వాయనాడ్ లోక్‌సభ సభ్యురాలు ప్రియాంక గాంధీ స్పందించారు. ఢిల్లీ నుంచి ఈ ఉదయమే ఆమె కేరళకు చేరుకున్నారు. వాయనాడ్‌లో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. కన్నూర్‌లో తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు.ఢిల్లీ ఎన్నికల ఫలితాల గురించి విలేకరులు ప్రస్తావించగా.. ఇంకా తాను వాటిని చెక్ చేయలేదని ప్రియాంక గాంధీ వాద్రా సమాధానం ఇచ్చారు. ఢిల్లీ ఫలితాలపై నాకేమీ తెలియదు. ఇంకా రిజల్ట్ గురించి తెలుసుకోలేదు.. అంటూ నవ్వుతూ ఒక్క ముక్కలో బదులిచ్చి వెళ్లిపోయారు.

# బలాన్ని చాటనున్న జూనియర్ ఎన్టీఆర్.. త్వరలో బహిరంగసభ?



అమరావతి : యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం హిందీలో హృతిక్ రోషన్ తో కలిసి వార్2 చేస్తున్నారు. ఇది పాన్ ఇండియా సినిమాగా ఆగస్టు 15న విడుదల కాబోతోంది. ఈ సినిమా తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో డ్రాగన్ షూటింగ్ లో పాల్గొనబోతున్నారు. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు జరిగిపోయాయి. వచ్చే ఏడాది సంక్రాంతి పండగ సందర్భంగా జనవరి 9వ తేదీన ఇది విడుదల కాబోతోంది. తాజాగా జూనియర్ ఎన్టీఆర్ పీఆర్ టీం నుంచి ఒక ప్రకటన వచ్చింది. అదేమిటంటే త్వరలోనే తారక్ అభిమానులను కలవబోతున్నారని, అందుకు బహిరంగసభను ఏర్పాటు చేస్తున్నారని అందులో ఉంది.

**తానే అందరినీ కలుస్తాను**

దీంతో ఒక్కసారిగా అందరూ తారక్ వైపే చూస్తున్నారు. దేవర చిత్రం సందర్భంగా అభిమానులను కలవాలనుకున్నప్ప టికీ ఆ సినిమా ముందస్తు విడుదల వేడుకకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో వారిని కలవలేకపోయారు. అలాగే తనకోసం అభిమానులెవరూ పాదయాత్ర చేయవద్దని తారక్ కోరుతున్నారు. తనపై చూపిస్తున్న ప్రేమ, అభిమానానికి తాను జీవితకాలం రుణపడివుంటానని, వారి అపారమైన గౌరవానికి కృతజ్ఞతలని, తనను కలిసేందుకు అభిమానులు ఎదురు చూస్తున్నాని, వారి ఆసక్తిని తెలుసుకొని ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా వ్యక్తిగతంగా సమావేశమవ్వాలని, అందరినీ కలవాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. పోలీసులతో సమన్వయం చేసుకొని, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి శాంతి భద్రతల సమస్య రాకుండా సభను ఏర్పాటు చేద్దామని తెలిపారు.

**బలాన్ని చాటాలనుకుంటున్నారా?**

అయితే తారక్ నిర్ణయాన్ని మరో కోణంలో కూడా విశ్లేషకులు చూస్తున్నారు. కొన్నాళ్లుగా నందమూరి కుటుంబం తారక్ ను దూరం పెడుతోంది. నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకల్లో జూనియర్ ఎన్టీఆర్ పేరు వేయలేదు. బాలకృష్ణకు చాలా దూరంగా ఉంటున్నారు అనేకన్నా ఆయనే ఎన్టీఆర్ ను దూరం పెడుతున్నారని చెప్పొచ్చు. సఖ్యత కోసం కొందరు ప్రయత్నించారుకానీ కుదర్లేదు. చంద్రబాబు అరెస్ట్ సమయంలో స్పందించకపోవడమే వివాదాలు పెద్దవడానికి కారణమని కొందరు విశ్లేషిస్తున్నారు. అయినప్పటికీ అప్పటికే వారిమధ్య దూరం ఉంది. తారక్ తోపాటు కల్యాణ్ రామ్ కూడా నందమూరి కుటుంబానికి దూరంగా ఉంటున్నారు. ప్రస్తుతం వీరిద్దరూ ఒకే మాటమీద ఉంటున్నారు. బహిరంగ సభను ఏర్పాటు చేయాలనుకోవడం అంటే తన బలాన్ని చాటాల నుకుంటున్నారేమోనని కొందరు అభిప్రాయ పడుతున్నారు. నందమూరి కుటుంబానికి, రాజకీయాల పరంగా ఏదైనా బలమైన ప్రకటన చేయాలనుకుంటున్నారేమోనని సినీ, రాజకీ య విశ్లేషకుల అభిప్రాయంగా ఉంది. బహిరంగసభద్వారా కేవలం అభిమానులను కలిసి ఆగిపోతారా? లేదంటే ముఖ్యమైన ప్రకటన ఏమైనా చేస్తారా? అనేది చూడాలి.

# రూటు మార్చిన చంద్రబాబు - కీలక నిర్ణయం...!



అమరావతి : ఏపీలో రాజకీయంగా ఆసక్తి కర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పాలనా పరంగా కీలక నిర్ణయాలకు సీఎం చంద్రబాబు సిద్ధమయ్యారు. సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వం పైన ఒత్తిడి పెరుగుతోంది. ఆర్థికంగా సమస్యలు ప్రభుత్వాన్ని వెంటాడుతున్నాయి. సూపర్ సిక్స్ హామీ ల అమలు పైన ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి. ఈ క్రమంలో చంద్రబాబు వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పథకాల అమలుకు నిర్ణయించారు. అందులో భాగంగా ఈ నెల 28న ఏపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టే 2025-26 వార్షిక బడ్జెట్ పైన భారీ అంచనాలు కనిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పూర్తి స్థాయి తొలి బడ్జెట్ ఈ నెల 28న అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్నారు. ఈ నెల 24వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాల నిర్వహణ పై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 28న బడ్జెట్ ప్రవేశ పెట్టాలని నిర్ణయం తీసుకుంది. జూన్ లో ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టిన ప్రభుత్వం.. నవంబర్ లో పూర్తి స్థాయి అంచనా లతో బడ్జెట్ ను సభలో ఆమోదించింది. ఇప్పుడు వార్షిక బడ్జెట్ ను సభ ముందుకు తీసుకొస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటుగా పాలనా పరంగా ప్రాధాన్యతలను ఖరారు చేస్తూ బడ్జెట్ లో ప్రభుత్వం ప్రతిపాదనలు చేసేందుకు సిద్దమైంది.

**బడ్జెట్ ప్రతిపాదనలు**

అమరావతి, పోలవరం కు కేంద్రం నుంచి రుణాలు - నిధులు ఖాయం కావటంతో బడ్జెట్ లో ఈ రెండు ప్రాజెక్టుల పైన ఎలాంటి అంచనాలు ప్రతిపాదిస్తారనేది కీలకంగా మారుతోంది. అదే విధం గా సంక్షేమ పథకాల అమలు విషయంలోనూ నిధుల కేటాయింపు ఈ బడ్జెట్ లో చేయాల్సిన అవసరం ఉంది. భారీ ఖర్చుగా చెబుతున్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తో పాటుగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పైన ఈ బడ్జెట్ లోనే నిధులు కేటాయించనున్నారు. సూపర్ సిక్స్ హామీల్లో మరో కీలకమైనదిగా భావిస్తున్న ప్రతీ మహిళకు నెలకు రూ 1500 అమలు విషయం పై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది బడ్జెట్ ప్రతిపాదనల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.


**రైతులు - మహిళల కోసం**

తల్లికి వందనంలో భాగంగా ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ పథకం అమలు చేస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పుడు ఈ లెక్కన ఎంత మేర ఖర్చు అవుతందునే అంచనాలను అధికారులు సిద్దం చేస్తున్నారు. సుమారు రూ 10 వేల కోట్ల వరకు అవసరం అవుతుందనేది ఏపీ అధికారుల అంచనా. అదే విధంగా అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతీ రైతుకు రూ 20 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. పీఎం కిసాన పథకం కింద ఇస్తున్న రూ 6 వేలకు రాష్ట్ర ప్రభుత్వం మరో 14 వేలు కలిపి ఈ పథకం అమలు చేయనుంది. విడతల వారీగా అమలు దిశగా కసరత్తు చేస్తున్న ట్లు తెలుస్తోంది. ఈ పథకం కోసం నిధుల కేటాయింపుతో పాటుగా అమలు పైన బడ్జెట్ లో స్పష్టత ఇచ్చే విధంగా కసరత్తు చేస్తున్నారు.

**కేటాయింపులు ఎలా**

ఇప్పటికే ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం మే నెలలో.. జూన్ లో తల్లికి వందనం అమలు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించింది. మత్స్యకార భరోసా నిధులను సైతం అదే సమయం లో విడుదల చేయాలని భావిస్తోంది. వీటితో పాటుగా ఫీజు రీయంబర్స్ మెంట్ .. ఉద్యోగుల పెండిం గ్ నిధుల విడుదల గురించి బడ్జెట్ లో ప్రతిపాదించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక, సాగు నీటి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు పైన అధికారులకు ప్రతిపాదనలు అందాయి. పెరగని రెవిన్యూ.. పెరుగుతున్న అప్పుల వేళ ఆర్థిక నిర్వహణ భారంగా మారుతోంది. దీంతో.. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పూర్తి స్థాయి బడ్జెట్ పైన రాజకీయంగా ఆసక్తి నెలకొంది.

# ఢిల్లీలో ఆప్ ను ముంచేసింది ఆ మూడే? పద్మవ్యూహంలో చిక్కి విలవిల..!



న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ హ్యాట్రిక్ ను అడ్డుకుని 26 ఏళ్ల విరామం తర్వాత హస్తిన పీఠాన్ని కైవసం చేసుకునేందుకు కాషాయ పార్టీ బీజేపీ అడుగులేస్తోంది. ఇవాళ జరుగుతున్న ఎన్నికల ఓట్ల లెక్కింపులో ఆది నుంచీ ఆధిక్యాన్ని చాటుకుంటున్న బీజేపీ.. భారీ విజయం నమోదు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇరు పార్టీల మధ్యఓట్ల శాతంలో తేడా నాలుగైదు శాతమే కనిపిస్తున్నా .. సీట్ల విషయంలో మాత్రం భారీ తేడా ఉంది. అయితే ఇంత భారీ తేడాతో ఆప్ ఓటమిపాలవుతుండటం వెనుక మూడు కీలక కారణాలు కనిపిస్తున్నాయి.వీటిలో ప్రధాన మైనది ప్రజా వ్యతిరేకతే. దశాబ్దకాలంగా ఢిల్లీని ఏలుతున్న కేజ్రీవాల్ ప్రభుత్వం .. ఈ పదేళ్లలో విద్య, వైద్య రంగాల్లో పెను మార్పులు తెచ్చింది. అలాగే విద్యుత్, తాగునీటి సబ్సిడీలు కూడా ఓటర్లను సంతోషంగానే ఉంచాయి. అయితే ఢిల్లీలో కాలుష్యాన్ని నియంత్రించడంలో పూర్తిగా విఫలమైన ఆప్ సర్కార్.. కేంద్రంపై నెపం నెట్టేసింది. అలాగే ఢిల్లీకి తాను ఏం చేయాలన్నా కేంద్రం అడ్డుపడుతోందంటూ కేజ్రీవాల్ పదే పదే చెప్పిన కారణాన్ని ఇన్నాళ్లూ నమ్మిన ఓటర్లు.. ఇక చేసేది లేక అదేదో బీజేపీకే అధికారం ఇచ్చి చూద్దామని భావించారని ఫలితాలు నిరూపిస్తున్నాయి. ముఖ్యంగా ఢిల్లీలో అభివృద్ధి విషయంలోమరోవైపు ఢిల్లీలో ఆప్ సర్కార్ తో పాటు కీలక నేతలకు మచ్చతెచ్చిన అంశాల్లో ప్రధానమైనది లిక్కర్ స్కాం. మద్యం కుంభకోణంలో 100 కోట్ల అవినీతి జరిగిందంటూ సీబీఐ, ఈడీ పదే పదే కేసులు నమోదు చేసి సీఎం కేజ్రీవాల్ తో పాటు ఆప్ కీలక నేతలందరినీ జైలుకు పంపేశాయి. ఇందులో 100 కోట్లు ఎక్కడికి పోయాతో సీబీఐ, ఈడీ నిరూపిం చలేకపోయినా కోర్టులు మాత్రం వీరిని సుదీర్ఘకాలం జైల్లో ఉంచేందుకు అనుమతిచ్చాయి. అంతిమంగా ఇదే వారిపై మచ్చను నిజం చేసేసింది. ఈ కేసులో ఆప్ నేతలపై అభియోగాల్ని ఇప్పటికీ దర్యాప్తు సంస్థలు నిరూపిం చలేకపో యాయి. కానీ జనంలో మాత్రం వారు అవినీతిప రులుగా ముద్ర వేసుకున్నారు.అలాగే ఆమ్ ఆద్మీ (సాధారణ ప్రజల్లో ఒకడు)గా పార్టీ పెట్టి విజయం సాధించిన అరవింద్ కేజ్రీవాల్ .. ఆ తర్వాత కూడబెట్టుకున్న ఆస్తులు, ముఖ్యంగా విలాసవంతమైన భవనం, అందులో వస్తువుల్ని బీజేపీ శీష్ మహల్ రూపంలో జనంలోకి తీసుకెళ్లింది. దీంతో కేజ్రీవాల్ పై ఉన్న ఆమ్ ఆద్మీ ముద్రను పోగొట్టింది. ఢిల్లీ వంటి రాజధాని నగరంలో ఉంటూ ఓ ముఖ్య మంత్రి స్థాయి వ్యక్తికి ఆమాత్రం ఇల్లు, వస్తువులు ఎందుకు ఉండవని జనం ఆలోచించలేదు. కేజ్రీవాల్ ను ఇంకా ఆమ్ ఆద్మీగానే భావిస్తూ.. ఆయన మారిపోయారని భావించారు. దీంతో బీజేపీ ఆరోపణల్ని జనం నమ్మి కేజ్రీవాల్ తో పార్టీని ఇంటి ముఖం పట్టిస్తున్నారు.

# Reviving traditions that upholds the legal profession's integrity



The legal profession thrives on tradition, respect and mentorship, forming the foundation of its ethical and professional standardsThe legal profession, steeped in tradition, has long upheld justice, ethics, and mentorship. Over two decades in this field, I have observed the profound impact of small yet meaningful gestures that reinforce these values. Among them, one simple but powerful tradition stands out: offering a chair to senior advocates. This act, though seemingly minor, symbolizes the core principles of respect, integrity, and humility that define the profession.Law is more than a career; it is a calling rooted in service to justice and humanity. Central to its greatness is the relationship between senior advocates and their juniors. This bond is not merely hierarchical but symbiotic. Senior advocates, with their vast experience, serve as mentors, imparting legal expertise and instilling values of diligence, integrity, and commitment to truth. They uphold tradition while advocating for excellence and ethical practice, ensuring the profession remains honorable and principled.Juniors, in turn, express their gratitude through attentiveness, humility, and by embracing time-honored customs. These practices are not mere formalities but essential rituals that sustain the culture of respect and lifelong learning. By adhering to them, the legal community safeguards its ethical and professional standards for future generations.However, this sacred bond is now at risk. One telling example is the fading tradition of offering a chair to senior advocates. This act, which once extended beyond the courtroom to chambers, canteens, and common areas, is more than a gesture of courtesy. It acknowledges the sacrifices, dedication, and legacy of those who have paved the way for the profession.Historically, this practice affirmed the values of respect, mentorship, and collective commitment to excellence. It fostered an environment where ethical conduct and collaboration thrived. Yet, in today's fast-paced, individualistic legal landscape, such traditions are being eroded. While the modern profession is more dynamic and competitive, it risks losing its foundational values. When simple gestures like offering a chair are ignored, it signals more than a lapse in etiquette; it reflects a weakening of the profession's moral core.Today, it is not uncommon to see younger lawyers engrossed in their work, oblivious to the presence of senior advocates. This underscore a harsh reality: the tradition is fading, likely because it has not been effectively passed down to newer generations.This decline is not merely an aesthetic loss but a structural one. The erosion of respect and humility undermines mentorship, weakening the profession's foundation. Without these symbolic acts, the collaborative and learning-oriented spirit that has long defined the legal fraternity risks being overshadowed by individualism.Reviving these traditions is not about nostalgia but necessity. Law schools, bar associations, and senior advocates must lead by example, integrating respect for customs into legal education and practice.As they say, "Kissa Kursi Ka" is not just about politics; it holds significance within the legal community. The chairs in courtrooms are more than furniture-they symbolize dedication, discipline, and the relentless pursuit of justice. Offering a chair to a senior advocate is a gesture of reverence, acknowledging their contributions and the path they have laid for future generations.By reviving and reinforcing such practices, we do more than honor our seniors; we preserve the ethics and values that uphold our fraternity. The act of offering a chair, though modest, is a powerful reminder that the greatness of our profession lies in its unwavering commitment to respect and humility

# A nation against itself



...By erasing its own heritage, Bangladesh is undermining its very foundation, which was built on the relentless efforts of Sheikh Mujibur RahmanBangladesh is on a path to erode its own legacy. After the ouster of Sheikh Hasina, there has been no letup in efforts to discard the country's own history, dismantle institutions, and erode the ethos upon which it was built. The sad part is that, in doing so, the country is dismantling itself. And all this is happening under the interim government led by Mohammad Yunus, a figure revered for his integrity and work in socio-economic change. On February 5, 2025, a distressing event unfolded in Dhaka, as protesters attacked and demolished the historic residence of Sheikh Mujibur Rahman, the nation's founding leader. This residence, located at Dhanmondi 32, had been converted into the Bangabandhu Memorial Museum, serving as a poignant reminder of Bangladesh's struggle for independence. The protesters, reportedly aligned with the 'Students Against Discrimination' movement, gathered in response to social media calls for a 'Bulldozer Procession' aimed at demolishing the site, which they labeled a 'pilgrimage site of fascism.' Despite the presence of security forces, there was little to no intervention during the demolition. This incident has raised pressing questions about Bangladesh's approach to its own heritage. The deliberate destruction of a site so integral to the nation's history suggests a complex interplay of political motivations and societal tensions.The interim government, under Muhammad Yunus, has been actively revising the country's historical narrative, seeking to de-emphasise the central role of Mujibur Rahman in the 1971 liberation movement. This includes altering school textbooks to present a different account, introducing competing historical perspectives, and addressing controversies from Mujib's era. Yunus, a Nobel Peace laureate renowned for his contributions to social and economic development, now finds himself at the helm of a nation grappling with its identity. His leadership, following the ousting of Sheikh Hasina amid mass protests, is marked by efforts to implement reforms and address human rights concerns. However, the recent demolition has led to criticism regarding the government's stance on preserving national heritage. Yunus has attributed the country's challenges to the previous regime, stating that 'Hasina destroyed everything' and emphasising the need for constitutional and judicial reforms before conducting general elections. The destruction of Mujibur Rahman's residence has elicited strong reactions both domestically and internationally. India condemned the act terming it 'regrettable' that the historic residence of Sheikh Mujibur Rahman, a symbol of the heroic resistance of the people of Bangladesh against the forces of occupation and oppression, was destroyed. As the nation navigates this tumultuous period, the challenge lies in balancing the pursuit of a revised national narrative with the preservation of its rich historical heritage. One expects a prudent appr oach from the interim government under Muh ammad Yunus; otherwise, he will be reme mber ed as a man who unraveled his own country.

# Awakening the Mind: The True Essence of Freedom

In this prodigious poem, Gurudev Rabindra Nath Tagore implores God to awaken the country to seek emancipation from the foreign yoke. However, the poem entails more than a mere physical liberation of the country. It seeks to reinvigorate the fossilised and chained human mind. This poem, with amazing psychological contours, attempts to breathe in freshness in the mind's otherwise lustreless and cranny corners.Tagore implores us to discard and tear apart the existing repugnant traditions and customs, where humans behave as mere prototypes and marionettes.The human mind seeks perfection, the eternal truth and the road travelled is only by traversing the clear stream of reason and logic and not falling in the stumbling blocks of parched and desultory thinking. Gurudev depl oys both physical and psychological metaphors to arrest the mental atrophy which set in, and to ignite the passion for freedom during the rendition.But what does freedom denote? Simply put, it is the power or right to act, speak, or think as one wants.Many centuries ago, a monk pined to become a tutee of an enlightened Zen Master. He made several trips to the Master to join the fold, but the forays were all in vain. One day the Master was seated along with some burbling students on the banks of a river.



The monk once again approached the Master, fearing reproach by the learned one. But to his amazement, the Master took the monk by the scruff of his neck and pushed him into the river. The monk screamed as his lungs filled with water and became breathless. The Master pulled him out of the river and tersely remarked, "Come to me when your mind has the volume and capacity to acquire so much knowledge as your lungs had space for that much air to survive." The law of nature imprisons us from the time of our conception. We inherit our cells and acquire traits from our ancestors. That is our DNA and also our RNA. The next schooling takes place in the womb of the mother. This is our first cradle of thoug hts.The feelings, emotions, fears, phobias, dangers, efficacious and antipathetic thoughts get supplanted and ingrained in our system through the umbilical cord. Parents also pass on genetic and hereditary disorders, which over a period of time fashion thought processes.The world today is a prisoner of the print, social and electronic media. We are propagandised by the number of likes on Facebook, Instagram, LinkedIn and the number of selfies taken with celebrities. Gizmos decide the thought process coagulating in the gardens of our minds.Humans should awake to the reality that the political and economic elite decide the course of our future and not the reverse. In such a peppery situation, how free are our thoughts and speech? We live in a comfort zone where the mind is not challenged and there is no aperture to enter unknown frontiers; nor are we upskilled to learn new crafts and make a critical assessment of welcome or unwelcome situations. However, humans need not be so despondent.There is a ventilator towards free will, choice and attempting to be creative, imaginative and to enjoy unalloyed freedom.Through the regular practice of pranayama, breathing techniques like the Sudarshan Kriya and by the practice of meditation the hemispheres of the mind develop over a period of time and humans can once again be 'born free' and have 'freedom of thought'.

# Unsung heroes of war: The stories that must be told


Narratives from the Heart of a Veteran by Lt-Gen Baljit Singh is a powerful account of extraordinary courage, sacrifice, and duty beyond the call I wonder how many of those who would be reading this piece have heard of Subedar Kali Das of the 8th battalion of the J&K Militia. Perhaps not one unless he/she has read Narratives from the Heart of a Veteran by Lt-Gen Baljit Singh AVSM, VSM (Retd), which tells the story of his courage and sacrifice far beyond the call of duty. On December 7, 1971, Pakistani troops, supported by tanks, had attacked Dewa, a post near the battalion's headquarters in Jammu & Kashmir. Defence having become unsustainable, orders to evacuate was issued at 14.45 hours on December 8. Retreat in broad daylight and under the eyes of Pakistanis who had their tails up, was not easy. They had to be held at bay with automatic fire as Indian troops made their way back.It was then that Subedar Kali Das volunteered to stay back as a single-man rearguard. Trading his sten machine carbine for a light machine gun (LMG) and six to eight magazines of ammunition, he crawled into a bunker suitable for LMG firing and held the enemy back until he was shot dead. His raw courage drew admiration even from the Pakistanis. Baljit Singh says that after the ceasefire, they sent his body back in a coffin with a citation that read, "This is the body of Subedar Kali Das of 8 J&K Militia. He died while fighting very bravely in Area Tank ahead of Dewa Post.He did not leave his trench to the last breath. After inflicting heavy casualties, he became a target of a Ghazi's bullet. His badges of rank are available. A piece of paper was found in his pocket, revealing his name." Baljit Singh's book carries a number of such accounts of outstanding valour and bravery displayed in combat. Among the more important of these is the one about 2nd-Lieut Shyamal Dev Goswamy's role as Observation Post Officer in directing artillery fire against the Chinese attacking an important defensive position in Gurung Hill, guarding the airfield in Chushul, Ladakh, during the India-China border conflict of 1962.Despite being severely wounded, he continued directing fire until he lost consciousness. Second-Lieutenant Goswamy (IC-12665) was awarded the Maha Vir Chakra, India's second-highest award for conspicuous gallantry in the presence of the enemy whether on land, at sea or in the air.I began reading Narratives from the Heart of a Veteran, a week before India's 77th Army Day, which was observed on January 15, 2025. Singh has had a distinguished tenure in the Indian Army, spread over 36 years, and much of what he writes revolves round it. His, however, is by no means a chest-thumping glorification of the first-person singular number.It provides an account in which personal experience is located in the background of history and the interplay of contemporary events in which military deployment and operations occur. It thus provides a perspective that is much wider and deeper than any volume of just reminiscences serves up.This is clear from the very beginning. His first narrative is about the establishment, under his command as a young captain, of a post, at Rimkin in the Bara Hoti area of Uttarakhand, in April, 1962.To be defended by a Special Task Force, comprising a carefully selected company from the 14th battalion of the Rajput Regiment, the move was undertaken in the context of China's growing incursions across the India-China border, which were pushing events towards the conflict of October-November 1962. His exertions, which included an eyeball-to-eyeball confrontation with a band of intruding Chinese, earned him a commendation card from the Chief-of-Army Staff for gallantry and distinguished service.Immediately thereafter, appears his piece on the hazardous and challenging mapping explorations by Major F.M. Bailey and Captain H.T. Morshead in Tibet, which led to the demarcation of India's border with the latter. A map showing the border was appended to the draft Shimla Convention, initialled on April 27. 1914, by the representatives of the three countries attending the Shimla Conference-Great Britain, China and Tibet-that produced the convention. Subsequently referred to as the MacMahon Line, after Sir Henry MacMahon, then British government of India's foreign secretary based in Delhi, who represented Great Britain in the Shimla conference, it runs roughly along the crest of the Himalaya mountains from Bhutan in the West to Myanmar in the East, marking India's border with China in the east.Both narratives are important in the context of the India-China border dispute, in which the assertion of the validity of the MacMahon Line features prominently in New Delhi's narrative regarding its position. Understandably, the need to counter China's cross border incursions has been, along with continuing tensions with Pakistan, a major factor in shaping the development and deployment of not only India's army but its air force and navy as well.Not surprisingly, Singh's focus is primarily on the army-the generals who led it, the officers and men who have made it one of the finest fighting forces in the world, the battles fought at home and abroad, the varied interests of army personnel and the connections several of them have had with the Bombay Natural History Society. Singh himself is an avid and knowledgeable naturalist and ornithologist who was invited to join the board of trustees of the Worldwide Fund for Nature where he served two terms.There are engrossing accounts of diverse types-from a graphic one of the battle for Chhamb in December, 1971, to the life and time of the19th-century soldier of fortune, Alexander Gardner, whose explorations and adventures ranged over a wide territory, and the derring-do of Lt.-Karamjeet Singh Judge, who was posthumously awarded the Victoria Cross in the Burma (now Myanmar) campaign during World War II.Baljit Singh's book, mainly based on his published articles, needs to be read for an understanding of what the Indian Army is and what it stands for. This is important given the wide range of tasks it has been called upon to perform-from defending the country's borders to fighting internal insurgencies, maintaining law-and-order and engaging in disaster relief.It is an army with a great tradition, led from the front by an officers who are sought to be inspired by the motto that Field Marshal Philip Walhouse Chetwode, who commanded the British Indian army, had enunciated in 1932, and which is carved on the walls of the Chetwode Building at the Indian Military Academy in Dehradun.It reads: "The safety, honour and welfare of your country comes first, always and every time./ The honour, welfare and comfort of the men you command come next./ Your own ease, comfort and safety come last, always and every time." The Indian Army would remain one of the finest of its kind in the world as long as its officers remember the motto.

# WTO at a crossroads: Reform or perish




Once a cornerstone of international commerce, the WTO now grapples with the rise of economic nationalism, and regional trade agreementsThe World Trade Organization (WTO), established in 1995 as the successor to the General Agreement on Tariffs and Trade (GATT),was envisioned as the guardian of free and fair global trade.It was founded to ensure that trade flows as smoothly,predictably, and freely as possible,reducing trade barriers and providing a platform for negotiations.However,as it approaches its 30th anniversary in 2025,the question looms large:Is the WTO on its deathbed? The WTO's credibility has steadily diminished over the past decade.Once hailed as the bedrock of the global trading system,it now finds itself at the mercy of rising economic nationalism,trade wars,and institutional paralysis.The organization's dispute settlement mechanism—its crown jewel—has been rendered dysfunctional since 2019 due to the U.S. blocking judicial appointments to its Appellate Body.Without a functioning dispute resolution system, the WTO's ability to enforce trade rules has weakened considerably,making it nearly impossible to resolve international trade disputes effectively.The Dispute Settlement Body (DSB),once seen as an efficient and fair arbitrator,is now handicapped by political maneuvering and the unwillingness of major economies to abide by its decisions.The WTO was established to prevent trade conflicts and ensure a level playing field, but it has been powerless in the face of the U.S.-China trade war. Both countries, instead of using the WTO framework, have resorted to unilateral tariffs and retaliatory measures.The WTO's inability to mediate or provide effective solutions has exposed its declining relevance in an era where economic superpowers prefer bilateral and regional negotiations over multilateralism.The trade war has led to a broader breakdown of trust in the WTO's ability to enforce global trade rules,with other nations increasingly adopting protectionist policies.One of the most contentious issues under the WTO has been the manipulation of intellectual property rights (IPR) regulations, particularly under the Trade-Related Aspects of Intellectual Property Rights (TRIPS) agreement.Developed countries, particularly the U.S. and European Union, have leveraged IPR laws to benefit their pharmaceutical and technology industries, often at the cost of developing nations. During the COVID-19 pandemic, the WTO was criticized for its slow response in waiving patent protections on vaccines, which could have facilitated wider access for poorer nations. Instead of ensuring equitable global trade,the WTO has often been accused of protecting the commercial interests of wealthy nations under the guise of IPR enforcement.The WTO's stagnation has coincided with the rise of regional trade agreements (RTAs), such as the Comprehensive and Progressive Agreement for Trans-Pacific Partnership (CPTPP) and the Regional Comprehensive Economic Partnership (RCEP).These agreements bypass the WTO framework and provide alternative avenues for trade liberalization.With major economies prioritizing regional trade deals, the WTO's role as the global trade arbitrator has diminished. This shift toward regionalism undermines the WTO's authority, as countries now find it more beneficial to negotiate trade terms outside of the multilateral system. Developing nations, once hopeful that the WTO would address trade inequalities, now feel shortchanged. The Doha Development Agenda, launched in 2001 to address issues faced by developing economies, remains unfinished.Wealthier nations continue to provide massive agricultural subsidies, while developing countries struggle to compete on an uneven playing field. Additionally, developed countries have been accused of using environmental and labor standards as non-tariff barriers to restrict exports from developing nations. The WTO's failure to deliver on its promises has fueled resentment and eroded trust among emerging economies.With the WTO's dispute settlement system paralyzed, major economies sidelining it through trade wars and regional agreements, and developing nations losing faith in its promises, the organization faces an existential crisis.AThe WTO's foundational principles of free trade and fair competition have been undermined by protectionist measures, strategic trade policies, and growing economic nationalism. Attempts at reform have been slow and met with resistance from powerful member states. If the WTO does not undergo significant restructuring and regain its authority, it risks becoming obsolete.Despite its troubles, the WTO is not beyond salvation. Reviving the Appellate Body,enforcing trade rules effectively, and ensuring equitable benefits for both developed and developing nations could help restore its legitimacy. Addressing the misuse of IPR, ensuring fair agricultural policies, and tackling trade distortions caused by superpower conflicts are necessary steps to prevent the WTO from becoming irrelevant.However, this requires strong political will from global leaders—something that remains elusive. As the WTO turns 30, it faces a stark reality: adapt or fade into irrelevance. If urgent reforms are not undertaken, the global trading system may soon witness the demise of an institution once deemed indispensable.







# రోహిత్ శర్మ ప్రాక్టీస్ ఆపేస్తే బెటర్: సంజయ్ బంగర్



..పేలవ బ్యాటింగ్‌తో సతమతమవుతున్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రాక్టీస్ ఆపేయడం ఉత్తమమని టీమిండియా మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం రోహిత్ శర్మ ఏం చేసినా పరుగులు రాని దశను ఎదుర్కొంటున్నాడని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రాక్టీస్ చేయడం ఆపేసి, విశ్రాంతి తీసుకోవడం బెటరని తెలిపాడు.గత 6 నెలలుగా రోహిత్ శర్మ పరుగులు చేయలేకపోతున్నాడు. బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్‌తో పాటు న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై జరిగిన మూడు టెస్ట్‌ల సిరీస్‌లోనూ తీవ్రంగా నిరాశపరిచాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోనూ మూడు మ్యాచ్‌లు ఆడి 31 పరుగులే చేశాడు. ఆఖరి టెస్ట్ తుది జట్టు నుంచి స్వయంగా తప్పుకున్నాడు. దేశవాళీ టోర్నీ రంజీ ట్రోఫీలోనూ అదే తడబాటు కొనసాగించిన రోహిత్.. తాజాగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి వన్డేలోనూ విఫలమయ్యాడు. 7 బంతుల్లో 2 పరుగులే చేసి వెనుదిరిగాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు రోహిత్ శర్మ వైఫల్యం ఆందోళనకు గురిచేస్తోంది.హిట్ మ్యాన్ బ్యాటింగ్ గురించి అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన సంజయ్ బంగర్ అతను ప్రాక్టీస్ మానేసి తన పాత బ్యాటింగ్ వీడియోలు చూడాలని చెప్పాడు. పరుగుల కోసం అతిగా ఆలోచించవద్దని సూచించాడు. 'ప్రస్తుతం ఏం చేసినా పరుగులు రాని దశను రోహిత్ శర్మ ఎదుర్కొంటున్నాడు. కొన్నిసార్లు అతి ప్రాక్టీస్ కూడా నష్టం చేస్తోంది. ఇలాంటి దశలో ప్రాక్టీస్ ఆపేసి విశ్రాంతి తీసుకోవడం ఉత్తమం.ఒంటరిగా తాను అద్భుతంగా ఆడిన వీడియోలను చూడాలి. అప్పుడెందుకు బాగా ఆడానో అర్థం చేసుకోవాలి. కొన్నిసార్లు ఇలా చేయడం ఫలితాన్ని ఇస్తోంది. రిథమ్ అందుకోవడానికి ఉపయోగపడుతోంది. అలా కాకుండా రన్స్ కోసం ప్రయత్నిస్తే పరిస్థితి మరింత దిగజారుతోంది. పరుగుల కోసం రోహిత్ శర్మ అతిగా ఆలోచించవద్దు'అని సంజయ్ బంగర్ సూచించాడు.ఇంగ్లండ్‌తో రెండో వన్డే ఆదివారం కటక్ వేదికగా జరగనుంది. ఈ మ్యాచ్‌లో రాణించడం రోహిత్ శర్మతో పాటు టీమిండియాకు కీలకం. లేదంటే ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు రోహిత్ తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అద్భుతమైన ఆరంభం దక్కితేనే టీమిండియా భారీ స్కోర్లు చేయగలుగుతోంది.

# హవ్వా.. టీమిండియాలో ఎక్స్ ఫ్యాక్టర్‌కు చోటు లేదా?: రికీ పాంటింగ్



టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు జట్టులో సుస్థిర స్థానం లేకపోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ రికీ పాంటింగ్ అన్నాడు. ఇంగ్లండ్‌తో తొలి వన్డేలో అనూహ్య పరిస్థితుల్లో తుది జట్టులో చోటు దక్కించుకున్న శ్రేయస్ అయ్యర్(36 బంతుల్లో 59) అసాధారణ బ్యాటింగ్‌తో భారత విజయంలో కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. అయితే విరాట్ కోహ్లీ గాయపడటంతోనే తనకు ఈ మ్యాచ్‌లో అవకాశం దక్కిందని మ్యాచ్ అనంతరం శ్రేయస్ అయ్యర్ తెలిపాడు.జట్టులో చోటు లేదని రాత్రి సినిమా చూస్తుండగా.. కెప్టెన్ రోహిత్ శర్మ ఫోన్ చేసి ఆడే అవకాశాలు ఉన్నాయని తెలిపాడని, దాంతో సినిమా చూడటం ఆపేసి పడుకున్నానని వెల్లడించాడు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన పాంటింగ్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. టీమిండియాలో శ్రేయస్ అయ్యర్ ఎక్స్ ఫ్యాక్టర్ అని తెలిపాడు.'భారత జట్టులో శ్రేయస్ అయ్యర్‌కు చోటు లేదంటేనే ఆశ్చర్యంగా ఉంది. అతను వన్డే ప్రపంచకప్ 2023లో అద్భుత ప్రదర్శన కనబర్చాడు. నిలకడగా రాణిస్తూ.. మిడిలార్డర్‌లో తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడని భావించా. అతనికి గాయమై జట్టుకు దూరమయ్యాడనేది వాస్తవం. కానీ దేశవాళీ క్రికెట్‌లో చక్కటి ప్రదర్శన చేశాడు. దాంతో తుది జట్టులో చోటు ఖాయమని భావించా.కానీ అయ్యర్ వ్యాఖ్యలు షాక్‌కు గురి చేశాయి. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియాకు శ్రేయస్ అయ్యరే కీలకమవుతాడు. నెమ్మదైన వికెట్లపై అతను అద్భుతంగా ఆడుతాడు. అలాగే స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొంటాడు.'అని పాంటింగ్ చెప్పుకొచ్చాడు%రికీ పాంటింగ్ ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ కోచ్‌గా వ్యవహరించనున్న విషయం తెలిసిందే. ఐపీఎల్ 2024 సీజన్ అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్ బాధ్యతల నుంచి పాంటింగ్‌ను తప్పించింది. దాంతో అతను పంజాబ్‌కు మారాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో శ్రేయస్ అయ్యర్‌ను రూ. 26.75 కోట్ల భారీ ధరకు పాంటింగ్ కొనుగోలు చేసి సారథ్య బాధ్యతలు చేపట్టాడు.

# వార్2 మేకర్స్ పై తారక్ ఫ్యాన్స్ గుస్సా



దేవర తర్వాత మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ నుంచి రాబోతున్న సినిమా వార్2. బాలీవుడ్ లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమాతోనే ఎన్టీఆర్ మొదటిగా బాలీవుడ్ లో అడుగుపెడుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో తారక్, హృతిక్ రోషన్‌తో కలిసి నటిస్తున్నాడు. స్పై యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాపై అందరికీ భారీ అంచనాలున్నాయి.ఇద్దరు హీరోలనూ ఒకే స్క్రీన్ పై చూడాలని అటు టాలీవుడ్, ఇటు బాలీవుడ్ ఫ్యాన్స్ అంతా ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకుంటోంది. ఇప్పటికే 60 శాతం షూటింగ్ పూర్తైందని మేకర్స్ చెప్తున్నారు. అయినప్పటికీ వార్2 నుంచి ఎన్టీఆర్ కు సంబంధించిన ఎలాంటి అప్డేట్ రాకపోవడంతో ఆయన ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు.ఇప్పటికైనా వార్2 నుంచి తారక్ పాత్రకు సంబంధించిన అప్డేట్ ఇస్తే బావుంటుందని ఎన్టీఆర్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో మేకర్స్ ను రిక్వెస్ట్ చేస్తూ ఈ విషయాన్ని ట్రెండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే వార్2 లో ఎన్టీఆర్ నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారని బాలీవుడ్ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి.అదే నిజమైతే ఎన్టీఆర్ యాక్టింగ్ లోని మరో యాంగిల్ ను వార్2 లో చూడొచ్చు. దీంతో వార్2 లో నెగిటివ్ రోల్ లో ఎన్టీఆర్ ఎలా కనిపించబోతున్నాడో చూడాలని ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఎన్టీఆర్ బర్త్ డే మేలో ఉండటంతో అప్పటివరకు ఆగకుండా దానికంటే ముందే ఓ పోస్టర్ ను రిలీజ్ చేసి సినిమాపై బజ్ పెంచాలనే ఆలోచనలో వార్2 మేకర్స్ ఉన్నట్టు తెలుస్తోంది.వార్2 సినిమాలో ఇద్దరు హీరోలు నటిస్తున్న నేపథ్యంలో సినిమా నుంచి ఒక టీజర్ కాకుండా రెండు టీజర్‌లను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. అందులో ఒకటి ఎన్టీఆర్ పాత్రపై, మరొకటి హృతిక్ పాత్రపై ఉండేలా ఆ టీజర్లను కట్ చేయనున్నారట. వార్2పై టాలీవుడ్, బాలీవుడ్ ఆడియన్స్ తో పాటూ దేశ వ్యాప్తంగా ప్రేక్షకులకు భారీ అంచనాలున్నాయి. ఆగస్టు 15న ఈ సినిమా రిలీజ్ కానుంది.

# శ్రీలీల 'మంగళవారం' ఏం చేస్తుంది..?



'పెళ్లి సందడి' సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ శ్రీలీల. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. స్టార్ హీరోల సినిమాల్లో నటించడం ద్వారా భారీ పారితోషికం దక్కించుకుంటుంది. అంతే కాకుండా టాలీవుడ్‌లో మోస్ట్ బిజీ హీరోయిన్‌గానూ ఈ అమ్మడు నిలిచింది. గత ఏడాది చివర్లో ఈ అమ్మడు అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో రూపొంది ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'పుష్ప 2' సినిమాతో వచ్చింది. పుష్ప 2 లో శ్రీలీల చేసిన కిస్సిక్ ఐటెం సాంగ్‌కి మంచి స్పందన వచ్చింది. అల్లు అర్జున్‌తో శ్రీలీల చేసిన డాన్స్‌కి పాన్ ఇండియా రేంజ్ ప్రేక్షకులు ఫిదా అయ్యారు.టాలీవుడ్‌లో ప్రస్తుతం ఈ అమ్మడు దాదాపు ఆరు సినిమాలు చేస్తోంది. అవి మాత్రమే కాకుండా కోలీవుడ్‌లో శివ కార్తికేయన్ సినిమా 'పరాశక్తి'లోనూ ఈ అమ్మడు నటిస్తున్న విషయం తెల్సిందే. ఒక తెలుగు హీరోయిన్ ఒకేసారి ఇన్ని సినిమాలు చేయడం అరుదుగా చూస్తూ ఉంటాం. ప్రస్తుతం చేస్తున్న సినిమాలు మాత్రమే కాకుండా తాజాగా మంగళవారం సినిమా సీక్వెల్‌లోనూ శ్రీలీల నటించబోతుందనే వార్తలు వస్తున్నాయి. 2023లో వచ్చిన మంగళవారం సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. విమర్శకుల ప్రశంసలు దక్కించుకోవడంతో పాటు కమర్షియల్‌గా సినిమాకు మంచి వసూళ్లు నమోదు అయ్యాయి. అందుకే మంగళవారం సీక్వెల్ రూపొందబోతుంది.అజయ్ భూపతి దర్శకత్వంలో పాయల్ రాజ్‌పుత్ ముఖ్య పాత్రలో నటించిన 'మంగళవారం' సినిమాకు సీక్వెల్ రూపొందబోతున్నట్లు అధికారిక ప్రకటన వచ్చింది. ఇటీవలే పాయల్ రాజ్‌పుత్ మంగళవారం సీక్వెల్‌ను కన్ఫర్మ్ చేసింది. అయితే సీక్వెల్‌లో తాను నటించడం లేదని ఇండైరెక్ట్‌గా చెప్పింది. మంగళవారం 2 సినిమా పూర్తిగా కొత్త కథతో ఉంటుందని తెలుస్తోంది. అందుకే పాయల్ రాజ్‌పుత్ కాకుండా మరో హీరోయిన్‌తో సినిమాను రూపొందించేందుకు గాను దర్శకుడు అజయ్ భూపతి ప్రయత్నాలు చేస్తున్నాడు. ఒక వేళ అవసరం అయితే చిన్న గెస్ట్ రోల్‌లో పాయల్ రాజ్‌పుత్ నటించే అవకాశాలు ఉన్నాయి.మంగళవారం సీక్వెల్‌లోనూ కథను విభిన్నంగా చూపించేందుకు అజయ్ భూపతి స్క్రిప్ట్ రెడీ చేశారట. పలువురి పేర్లను పరిశీలించిన తర్వాత తన స్క్రిప్ట్‌కి శ్రీలీల అయితే బాగుంటుంది అనే నమ్మకంకు వచ్చాడనే పుకార్లు వినిపిస్తున్నాయి. ఇప్పటి వరకు అజయ్ భూపతి నుంచి ఎలాంటి క్లారిటీ రాలేదు. అలాగే శ్రీలీల సైతం ఈ విషయం గురించి స్పందించలేదు. కానీ వీరిద్దరి మధ్య చర్చలు జరిగాయి అనేది మాత్రం నిజం అంటూ వార్తలు వస్తున్నాయి. త్వరలోనే మంగళవారం సినిమా సీక్వెల్‌పై క్లారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఒకవేళ మంగళవారం 2 సినిమాలో నటిస్తే కచ్చితంగా పెద్ద ఛాలెంజింగ్ రోల్‌గా శ్రీలీల కెరీర్‌లో నిలిచే అవకాశాలు ఉన్నాయి. ఈ ఏడాదిలోనే షూటింగ్ ప్రారంభం కాబోతున్న మంగళవారం 2 సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడి కానున్నాయి.

# కాంతార.. ఈసారి పెద్ద ప్లానే..

సినిమాలు రూపొందించాక అవార్డుల బాట పట్టడం గతంలో సాధారణంగా అనిపించేది. కానీ ఇప్పుడు, ముందుగానే లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని చేరుకునేలా పక్కాగా ప్లాన్ చేస్తున్నారు. ఇది కేవలం బాక్సాఫీస్ వద్ద మాత్రమే కాదు, అంతర్జాతీయ స్థాయిలోనూ విజయం సాధించాలనే ఉద్దేశంతో జరుగుతోంది. తాజాగా, హొంబలే ఫిల్మ్స్ అదే దిశగా ముందుకెళ్తూ, కాంతార చాప్టర్ 1 ను ఆస్కార్ రేస్‌లో నిలబెట్టే ప్రయత్నంలో ఉంది.ఇప్పటికే భారతీయ సినిమా గౌరవాన్ని పెంచుతూ ఆర్‌ఆర్‌ఆర్ సినిమా ఆస్కార్ వేదికపై నాటు నాటు పాటతో దూసుకెళ్లింది. ఆ విజయం తర్వాత దేశవ్యాప్తంగా పలువురు నిర్మాతలు, దర్శకులు ఆస్కార్‌ను లక్ష్యంగా చేసుకుని పనులు మొదలుపెట్టారు. అందులో కంగువ టీమ్ కూడా భారీగా కలలుకంది. భారీ అంచనాలతో వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకుల్ని అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఆస్కార్ రేస్‌లో నిలిచే స్థాయిలో ఉంటుందనిపించినా చివరి వరకు కొనసాగలేకపోయింది.ఈ తప్పిదాన్ని కాంతార టీమ్ మళ్ళీ చేయదలచుకోలేదు. మొదటి పార్ట్‌తోనే ఆస్కార్ ప్రయత్నం చేయాల్సిందని హొంబలే ఫిల్మ్స్ భావించింది. కానీ అప్పుడు సరైన ప్రణాళిక లేకపోవడం వల్ల ఆ అవకాశం మిస్సైంది. ఇప్పుడు మాత్రం అంతా పూర్తిగా ప్లాన్ ప్రకారం సాగుతోంది. కాంతార చాప్టర్ 1 కోసం దాదాపు 500 మంది టీం పనిచేస్తోంది. ఈ సినిమాకు సంబంధించి ప్రతి అంశాన్ని అత్యున్నత ప్రమాణాలతో రూపొందిస్తున్నారు.ఈ సినిమాలో ప్రధానంగా యుద్ధ సన్నివేశాలు అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకోబోతున్నాయి. అందుకోసం రిషబ్ శెట్టి స్వయంగా మార్షల్ ఆర్ట్స్‌లో ప్రావీణ్యం సంపాదించుకున్నాడు. కళరిపయట్టు, గుర్రపు స్వారీ వంటి కళల్లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నాడు. ఇది కేవలం యాక్షన్ మాస్ ఎంటర్టైనర్ మాత్రమే కాకుండా ఆస్కార్‌కు అవసరమైన క్రాఫ్ట్‌తో రూపొందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నారు.అక్టోబర్‌లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రం మొదట బాక్సాఫీస్‌ను దున్ని, ఆ తర్వాత ఆస్కార్ బరిలోకి దిగాలని ప్లాన్ చేస్తున్నారు. హొంబలే ఫిల్మ్స్ ఇప్పటికే ఈ విషయంలో అనేక అంతర్జాతీయ మార్కెట్ స్ట్రాటజీలను సిద్ధం చేసుకుంది. ముఖ్యంగా ఆస్కార్ నిబంధనల ప్రకారం ప్రమోషన్, స్క్రీనింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తోంది.మొత్తానికి, కాంతార చాప్టర్ 1 హొంబలే ఫిల్మ్స్‌కి ఒక కీలకమైన సినిమా కానుంది. ఒకవేళ ఇది ఆశించిన స్థాయిలో ఆడియన్స్‌ను మెప్పిస్తే, వచ్చే ఏడాది ఆస్కార్ రేస్‌లో నిలవడం ఖాయమనే విశ్వాసంతో టీమ్ ముందుకెళ్తోంది. మరి రిషబ్ శెట్టి, హొంబలే ఫిల్మ్స్ లక్ష్యం నిజమవుతుందా, కాంతార మరోసారి దేశవ్యాప్తంగా సంచలనంగా మారుతుందా.. అన్నది వేచి చూడాల్సిందే.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH.
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM